بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

సంపుటి 5
సంచిక 47
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**19 నవంబర్ 2020, 03 రబీఉస్సాని 1442, 19 నవ్వత్ 1399.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ اللّٰہَ لَا یَغۡفِرُ اَنۡ یُّشۡرَکَ بِہٖ وَیَغۡفِرُ مَا دُوۡنَ ذٰلِکَ لِمَنۡ یَّشَآءُ ؕ وَمَنۡ یُّشۡرِکۡ بِاللّٰہِ فَقَدۡ ضَلَّ ضَلٰلًۢا بَعِیۡدًا

అనువాదం: అతనికి సమానులుగా చేసిన వారిని అల్లాహ్ నిశ్చయముగా క్షమించడు. అన్యారాధన చేయని వారిలో అతడు కోరిన వారిని క్షమించును. అల్లాహ్‌కు సమానులను చేసిన వారు నిశ్చయముగా దూరపు మార్గభ్రష్టత్వంలో కొట్టుకపోయిన వారగుదురు.

(నిసా: 117)

## పరలోకంపై దృష్టి కేంద్రీకరించువారు ఎల్లప్పుడు అదృష్టవంతులు.
## పరలోక జీవితంపై దృష్టి కేంద్రీకరించి దుష్కార్యములను వీడుటయే నేడు మానవుని విధి.
### ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

కష్టాలపైన కష్టాలు వచ్చినా కూడ, ఆపదల పైన ఆపదలు ఎదురవ్వుచున్నా కూడ ప్రజలు ఇంకా కఠిన హృదయాలతో, ఈర్ష్యా, ద్వేషాలతో వ్యవహరించడాన్ని ఇంకా నేను చూస్తూనే ఉన్నాను. మూర్ఖులు ఇంకెంత కాలం ఎలాంటి చింతన లేకుండా జీవితాన్ని జీవిస్తారు. ఇప్పటి వరకు ప్రజలు తమ మొండి వైఖరిని వీడడం లేదు. తమ దుష్కార్యములను వదిలి వేయడం లేదు. దేవునితో ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోవడం లేదు. ఈ సమస్యలు ఈ కష్టాలు వాటికి అవే దూరం కావు. కరువు కాటకాలు సంభవించిన సమయంలో ప్రజలు కరువును ఒక ఆపదగానే భావించక పోవడంను నేను చూశాను, చాలా గమనించాను. మద్యపాన స్థావరాలు యదావిధిగానే కొనసాగాయి, దుష్టులు, దుర్మార్గుల కార్యకలాపాలు కూడ యదావిధిగానే కొనసాగాయి. ఆరంభ కాలంలో మక్కా మధీనా నుండి నామ మాత్రముగా ఫత్వాలు జారి చేసేవారు, ఫలితముగా ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యేవారు. అలా మస్జిద్‌లు ముసల్మానులతో నిండిపోయేవి. కాని నేటి కాలంలో విచ్చలవిడితనం హద్దులు దాటి పోయింది. అల్లాహ్ తాలాయే వీరిని కాపాడును గాకా!.

దేవుని ఆగ్రహం రాకముందే భయపడువాడు వివేకవంతుడు అనబడును. కష్టాలు రాకముందే జాగ్రతలు తీసుకొనువాడు దూరదృష్టి గలవాడు అనబడును.

పరలోక జీవితంపై దృష్టి కేంద్రీకరించి దుష్కార్యములను వీడుటయే నేడు మానవుని విధి. ఎందుకనగా నిజమైన సంతోషం, అసలైన ప్రశాంతత అందులోనే గలదు. దుష్కార్యములు, పాపపు పనులు ఒక్క క్షణంకోసం కూడ నిజమైన ఆనందాన్ని అందించలేవు అనునది నగ్న సత్యం. దుష్టులకు, దుర్మార్గులకు వారి తప్పిదాలు ఎక్కడ బయటపడుతాయో అని ఎల్లప్పుడు భయం కల్గుతూనే ఉంటుంది. అలాంటప్పుడు వారు తమ దుష్కార్యములలో స్వచ్ఛమైన ప్రశాంతతను ఎక్కడి నుండి పొందగలరు. అందుకే పరలోకంపై దృష్టి కేంద్రీకరించువారు ఎల్లప్పుడు అదృష్టవంతులు.

కాలక్రమేణా దేవుని ఆగ్రహానికి గురైన జాతుల స్థితిని చూడండి. ఆపై ప్రతి ఒక్కరు తమ హృదయాలు ఎంతటి కఠినముగా ఉన్నప్పటికి వాటిని మృదువుగా చేసుకొని భక్తి శ్రద్ధలను అలవర్చుకొనుటు ప్రయత్నించ గలరు. ఒకవేళ దు:ఖం కట్టలు తెంచుకొని రాకున్నను ఏడ్పు మొఖాన్ని పెట్టుకోండి, కన్నీరు వాటికి అవే వస్తాయి. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 221-222).

## ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమ ఒక అసాధారణమైన దుఆ.

ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమను విశ్లేషిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెల్పినారు:

" ఈ సూక్తిలో ఎంతో గొప్పదైన మరియు పరిపూర్ణమైన దుఆను నేర్పించడం జరిగింది. ఇందుకు సమానమైన దుఆ మరెక్కడ దొరకదు. ఈ దుఆ ఏదేని ఒక ప్రత్యేక సందర్భము కోసం నేర్పించిన దుఆ కాదు. అన్ని రకాల చిన్నా పెద్ద అవసరాలను తీర్చుటకు అనువైన దుఆ ఇది. ఇహపరలోకాల సఫలీకృతకు కూడ ఈ దుఆ నుండి ప్రయోజనంను పొందవచ్చును. ధార్మికమైన లేదా ప్రాపంచికమైన ఏ కార్యమునైన నెరవేర్చుకోవడం కోసం ఒక విధానం ఉంటుంది. అట్టి విధానాన్ని అనుసరించినప్పుడు విజయం చేకూరుతుంది. అలా కానిచో విజయం చేకూరదు. కొన్ని సందర్భాలలో ఒక పనిని చేయుటకు అనేక మార్గలు కనిపిస్తాయి. వాటిలో కొన్ని సక్రమమైనవి, మరి కొన్ని అక్రమమైనవి ఉంటాయి. సక్రమమైన మార్గాలలో కూడ కొన్ని త్వరగా గమ్యాన్ని చేర్చుతాయి. మరి కొన్ని ఆసల్యముగా చేకూర్చుతాయి. ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమా అను దుఆలో మనం అల్లాహ్ తాలాతో దుఆలు యాచించాలని, ఫలితముగా అతడు మనకు సరైన, ఉత్తమమైన మార్గము వైపు మార్గదర్శనం చేస్తాడని, ఫలితముగా మనం మన లక్ష్యమును చేరుటలో విజయాన్ని సాధిస్తామని, అది కూడ త్వరత గతిలోనే సాధిస్తామనే విషయాన్ని నేర్పించడం జరిగింది. ఇది ఎంతటి సాధారణమైన, సంపూర్ణమైన, సువిశాలమైన దుఆయో చూడండి. ఈ దుఆ ఆవశ్యకతయే లేని మానవ జీవిత లక్ష్యమేదైన ఉండునా?. ఈ దుఆను యాచించు అలవాటు గలవారు తమ కృషి ఎక్కువగా సఫలీకృతం చేసుకోవడం కోసం ఇతర మార్గాలను అన్వేషించుటకు ప్రయత్నించరు. ఎందుకనగా ప్రతి పనికి మంచి మార్గం చెడు మార్గం ఉన్నాయని, వాటిలో ఎల్లప్పుడు మంచి మార్గాన్నే ఎంచుకొనుటకు ప్రయత్నించాలని, ఆ మంచి మార్గాలలో కూడ త్వరిత గతిలో గమ్యం చేరు మార్గాన్ని ఎంచుకోవాలని ఒక వ్యక్తికి పదే పదే గుర్తు చేసినప్పుడు అతని మెదడు చెడు మార్గమును ఎలా తనలో అంతర్లీణము చేసుకొనును.

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును).

హజ్రత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయవలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయవలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహిం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు. **( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**

హజ్రత్ ఫజాలా (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజ్‌లో దుఆ చేయుచుండగా వినెను. అతడు అల్లాహ్ తాలాను సుత్తించలేదు మరియు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపలేదు. ఈ విషయమై వారు (స) ఇట్లు తెల్పిరి: అతడు తొందర పడినాడు, సరైన పద్ధతిలో దుఆ చేయలేదు. వారు (స) ఆ వ్యక్తిని తమ వద్దకు తీసుకొని, మీలో ఎవరైన నమాజ్‌లో దుఆ చేయుచున్నచో ముందుగా అల్లాహ్‌ను సుత్తించుము. ఆ తరువాత ప్రవక్తపై దురూద్ పంపుము. ఆ తరువాత తమ కోరికాను సారం దుఆలు చేసుకొనుము. **(అబూ దావూద్, కితాబు స్వాలాతు, బాబ్ ద్దుఆ)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**దైవాభిమానం, ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానం వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవిత చరిత్ర.**

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తనకున్న ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు వ్రాసినారు.

ఓ పేష్వా హమారా, జిస్‌సే హై నూర్ సారా,
నామ్ ఉస్‌కా హై ముహమ్మద్ దిల్ బర్ మెరా యహి హై,
ఉస్ నూర్ పర్ ఫిదా హుం ఉస్‌కా హి మై హువా హుం.
ఓ హై మై చీజ్ క్యా హుం బస్ ఫైసలా యహి హై.

అనగా ఈ సంపూర్ణ ధార్మిక జ్ఞానాన్ని , బోధనలను కాంతిని సర్వ మానవాళి కొరకు తీసుకవచ్చిన వారే మా నాయకులు, వారి పేరే ముహమ్మద్ (స).వారు మదిలో నిండి ఉన్నారు. వారు తీసుకవచ్చిన సన్మార్గం, కాంతిలోనే నేను మునిగి పోయి, పూర్తిగా ఆయనకే నేను అంకితమయ్యాను. ఆయన మహోన్నత, వైభవం ముందు నేను ఎంతటి వాడను, నా స్థాయి ఏపాటిది. ఇదే ఆయన ఉన్నత స్థాయి, ఔన్నత్యం గురించి నా తీర్పు.

ఒక మనిషి యొక్క రచనలు ఆయన మనో భావాలు ఉత్తమ ప్రతిరూపంగా ఉంటాయి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) యొక్క విశ్వాస భరిత అభిమాన సహిత రచనల్లో నుండి కొన్నింటిని ఇక్కడ ఇస్తున్నాను.

" ఆ మహోజ్వలమైన కాంతి మానవునికే ప్రసాదించబడినా, మానవులందిరిలో సర్వోత్తముడైన మానవునికే అది విశేషముగా అనుగ్రహింపబడింది. ఆకాంతి దైవదూతలలో లేదు. నక్షత్రాలలో లేదు. సూర్య చంద్రుల్లోను లేదు. అది భూమి మీద ఉన్న మహా సముద్రాల్లోనూ, నదుల్లోనూ లేదు. అది నవ రత్నాల్లోను, పద్మ రాగాల్లోనూ, ఇంద్రనీలాల్లోనూ మరియు మౌక్తికాల్లోనే వజ్ర వైఢుర్యాల్లోనూలేదు. ఆ కాంతి భూమ్యాకాశపు ఏ పదార్థంలోనూ లేదు. అది పరిపూర్ణ మానవునిలోనే ఉంది. అంటే మానవుల్లో పరిపూర్ణుడు, సర్వోత్తముడు మరియు అత్యున్నతుడు అయినా ఆ మహాశక్తి మా నాయకుడు, యజమాని మరియు నిత్య జీవనపు ప్రదాత అయిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలోనే ఉంది. "

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5,పుట 160)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా అనుసరిస్తే మనిషి దైవ ప్రియుడవుతాడని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా వివరించారు:-

" అల్లాహ్ తాలా ఎవరినైనా ప్రేమించాలంటే వారు ఖచ్చితముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా ప్రేమించేవారై ఉండాలి. కావున ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా అనుసరించి, ప్రేమిస్తే మనిషిని దైవ ప్రియుడ్ని చేస్తుందని నేను స్వయముగా అనుభవించాను. ఈ విధముగా ఆ వ్యక్తి తన సర్వస్వాన్ని త్యాగం చేసి అల్లాహ్ వైపు వస్తాడు. అలాంటి వారి ఇష్టాలు, అకాంక్షలు కేవలం అల్లాహ్‌తోనే ముడిపడి ఉంటాయి. అప్పుడు దైవ ప్రేమాభిమాన కాంతి వారిపై పడి వారికి ఒక పరిపూర్ణ ప్రేమాభిమాన రూపాన్నిచ్చి తన పూర్తి శక్తితో తన వైపు లాక్కుంటుంది. అప్పుడు వారు మనోకాంక్షలపై విజయము సాధిస్తారు. మరియు అటు వంటి వారికి సహాయ సహకారాల్లో అన్ని రకాలుగా అల్లాహ్ తాలా మహాద్భుత కార్యాలు సంకేతాల రూపంలో బహిర్గత మవుతాయి. "

( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్‌సంపుటి 22, పుట 67)

నిజమైన ప్రేమాభిమానం సువాసన వంటిది. అది దాచిన దాగదు. ప్రతి వ్యక్తి దాన్ని చూడగల్గుతాడు. మరియు అనుభవించగలుగుతాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పైగల ప్రేమకు అనేక మంది సాక్షులుగా ఉన్నారు. ప్రజలే గాదు దైవదూతలు కూడ ఇదే సాక్ష్యము నిచ్చారు. ఇందుకు తనవారు సాక్షులుగా ఉన్నారు. మరియు పరాయి వారు సైతం అంగీకరించారు. వారు ఇలా తెల్పినారు.

"ఒకసారి దైవవాణి అవతరించినది. దాని అర్థం దేవదూతలు బేధాభిప్రాయంలో ఉన్నారు. అంటే ధర్మ పునర్జీవనానికి దైవాకాంక్ష ఉప్పొంగుతుంది. కాని ఆ సంఘ సంస్కర్త గురించి దైవదూతలు బేధాభిప్రాయంలో ఉన్నారు. ఎవరిని ఎంచుకోవాలో వారికి తెలియడం లేదు. ఇంతలోనే కలలో ఇలా చూసినాను. దేవదూతలు ఒక సంస్కర్తను వెతుకు తున్నారు. వారిలో ఒకరు నా ముందుకు వచ్చి " హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అత్యధికముగా ప్రేమిస్తున్నాడు అని అనెను. దీని అర్థమేమనగా, ఆ హోదాకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అమితమైన ప్రేమ చాలా ముఖ్యమైనది. అందుకే ఈ వ్యక్తి అర్హుడు. "

(బరాహీనే అహ్మదియ్యా, భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 598)

పరాయి వారి సాక్ష్యముగా నేను బాబు ముహమ్మద్ ఉస్మాన్ లక్నోవాసి తెల్పిన విషయాన్ని మీ ముందు ఉంచుతాను. వారు 1918లో ఒకసారి ఖాదియాన్‌కు చేరుకొని అక్కడి ప్రముఖ హిందువులైన లాలా బుదామల్ లేదా లాలా మలామల్‌ను కలుసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితం ఎలా గడించింది?. వారిని గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అని ప్రశ్నించెను. అందుకు వారు "తన ప్రవక్తను ఇంతగా ప్రేమించే మరొక వ్యక్తిని నేటి వరకు మేము ముసల్మానుల్లో చూడలేదు" అని సమాధాన మిచ్చిరి.

(సీరతుల్ మహ్దీ భాగం3, పుట 19)

అదే విధముగా ప్రముఖ రచయిత, అల్లామా నియాజ్ అహ్మద్ ఖాన్ నియాజ్ ఫతహ్ పూరీ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై గల అభిమానాన్ని అంగీకరిస్తూ ఇలా అన్నారు. " వారే ప్రవక్త (స) గారి నిజమైన అభిమాని".

(నిగార్ జులై 1960, ఆధారం, తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 141)

ఉపఖండ ప్రఖ్యాత సాహితీవేత్త మిర్జా ఫర్హతుల్లాహ్ బేగ్ గారి సాక్షాన్ని ఇక్కడ ఇస్తున్నాను. వారి కథనం ప్రకారం. " వారి చిన్నాన్న మిర్జా ఇనాయతుల్లాహ్ బేగ్ ఒకసారి వారితో హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ గారిని కలుసుకొనుటకు ఎప్పుడైనా వెళ్ళినచో వారి కన్నులను తీక్షణముగా చూసిరా అన్నారు. వారు ఇలా వ్రాస్తున్నారు. నేను ఖాదియాన్ వెళ్ళి వారి కన్నులను తీక్షణముగా చూడగా వాటిలో ప్రకాశవంతపు నీరు తిరుగుచున్నట్లుగా అనిపించింది. ఇదే విషయాన్ని నా చిన్నాన్నకు తెలుపగా వారన్నారు. ఫర్హత్ ! చూడూ వీరిని ఎప్పుడు దూషించకుము. వీరు పునీతులు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం సత్యప్రేమికులు. మరల వారిలా వ్రాసిరి. నేను నా చిన్నాన్నను ఇది మీకు ఎలా తెలుసునని అడిగినాను. వారన్నారు. ఏ ప్రేమికుడైతే నిత్యం ప్రవక్త (స) ప్రేమలో మునిగి ఉంటాడో వారి కళ్ళలోకి తేజస్సు వస్తుంది. ప్రకాశవంతమైన పొర ఏర్పడుతుంది. "

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 579-580)

ఈ నా వ్యాసాన్ని , హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు సమస్త మానవాళిని అల్లాహ్ వైపు ఆహ్వానించి, ఋజుమార్గాన్ని చూపుతూ ముక్తి మార్గాన్ని చూపిన హక్కులను ప్రవేశపెట్టి ముగిస్తున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు.

" ఈ భూమండలంపై నివసిస్తున్న ఓ ప్రజలారా! మరియు తూర్పు, పశ్చిమాన జీవిస్తున ఓ సర్వ మానవ ఆత్మలారా! పూర్తి విశ్వాసంతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానిస్తున్నాను. నేడు భూమిపై కేవలం ఇస్లాం మాత్రమే నిజమైన ధర్మము. ఖుర్‌ఆన్ కరీం చూపుతున్న దైవం మాత్రమే నిజమైన దైవం. మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిత్య ఆధ్యాత్మిక జీవనం, మహాద్భుతమైన మరియు పరిశుద్ధ సింహాసనాన్ని అధిష్టించే ప్రవక్త!. (అంతేగాదు) వారి (స) ఆధ్యాత్మిక జీవితం పవిత్ర వైభవంలోనూ మరియు వారి (స) ని అనుసరించడం, అభిమానించడం వలనే దైవదూతలు మరియు దైవవాణి అవతరణ వంటి ఆకాశ నిదర్శనాలను కరుణగా పొందుతామనే ఆధారం మాకు లభించింది. "

(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 141).

అల్లాహ్ యొక్క ఈ నిజమైన ప్రేమికుని జీవితంలో ఇటువంటివి అనేకం ఉన్నప్పటికి ఈ మూడు మహోన్నత అంశాలను అధ్యాయనం చేయటం ద్వారా వారి (అ) ప్రేమాభిమానాలను, వ్యాకులతను అర్థం చేసుకోవచ్చును. ఆ ప్రేమాభిమానాలను సరిగా అంచనా వేయలేకపోవచ్చును గాని మన ఆలోచన , ఆధ్యాత్మిక ప్రకారం, ఒక స్థాయి వరకైనా వెళ్ళవచ్చు. ఫలితముగా మన ఆధ్యాత్మికతలోను అభివృద్ధి జరిగి మనము అటువంటి ఉన్నత స్థాయిని మనలో పెంపొందించుకోగలము. అల్లాహ్ తాలా మనకు ఆ సదావకాశాన్ని అందించుగాకా!. మరియు మనము మన వారసులు వారి(అ) తో ఎల్లప్పుడు పెనవేసుకొని ఉండే సౌభాగ్యాన్ని కల్పించుగాకా!. (ఆమీన్).

# జుమా ప్రసంగము

ఈ రోజు నేను మొదట ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ ముఅవ్విజ్ బిన్ హారిస్ రజి. హజ్రత్ ముఅవ్విజ్ రజి అన్సార్‌లలోని ఖజ్‌రజ్ శాఖకు చెందిన వారు. హజ్రత్ ముఅవ్విజ్ రజి తండ్రి పేరు హారిస్ బిన్ రిఫాఅ కాగా, తల్లి పేరు అఫ్రా బిన్తె ఉబైదహ్‌లు. హజ్రత్ ముఆజ్ రజి మరియు హజ్రత్ ఔఫ్ రజిలు హజ్రత్ ముఅవ్విజ్ సోదరులు. వీరు ముగ్గురు ఒకే తల్లిదండ్రుల పిల్లలు. ఈ ముగ్గురిని బనూ అఫ్రా అని కూడ పిలిచేవారు.

కొన్ని కథనాలలో అఫ్రా ఇరువురు కుమారులు హజ్రత్ ముఆవ్విజ్ రజి మరియు హజ్రత్ ముఆజ్ రజిలు అబూజహల్‌ను హతమార్చగా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ అబూజహల్ తలను మొండం నుండి వేరుచేసినట్లు గలదు.

బదర్ యుద్ధంలో హజ్రత్ ముఅవ్విజ్ రజి పోరాడుతూ పోరాడుతూ వీరమరణం పొందారు. వీరిని అబూ ముసాఫిఅ అనే వ్యక్తి హతమార్చగా వీరు రజి అమరులైనారు.

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి. హజ్రత్ ఉబై రజిఅన్సార్‌లోని ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ ముఆవియా కుటుంబానికి చెందిన వారు. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజికు రెండు పేర్లు గలవు. ఒకటి అబూ మున్జిర్, ఈ పేరును స్వయముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నామకరణం చేశారు. రెండవది అబూ తుఫైల్. వీరి కుమారుని వలన హజ్రత్ ఉమర్ రజి వారికి ఆ పేరును పెట్టారు.

అన్సార్‌లలోని ప్రముఖ ఖుర్‌ఆన్ కంఠస్తుల పేర్లు ఈ విధముగా గలవు: ఉబాదహ్ బిన్ సామత్ రజి, ముఆజ్ రజి, మజ్మఅ బిన్ హారిస రజి, ఫాజాల బిన్ ఉబైదహ్ రజి. ముసల్మా బిన్ ముఖ్లద్ రజి, అబూ దర్దా రజి, అబూ జైద్ రజి, జైద్ బిన్ సాబిత్ రజి, ఉబై బిన్ కఅబ్ రజి, సఅద్ బిన్ ఉబాదహ్ రజి మరియు ఉమ్మే వర్కా రజి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో ఖుర్‌ఆన్ పరాయణం చేయించేవారు. ఈ క్రమంలోనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించిన సంవత్సరము కూడ ఉబై బిన్ కఅబ్ రజికు ఖుర్‌ఆన్ పారాయణం చేసి వినిపించారు. మరల ఇలా తెలిపారు: ఉబైకు ఖుర్‌ఆన్ చదివి వినిపించమని జిబ్రాయీల్ కోరెను.

ఉహద్ యుద్ధంలో ఒక బాణం వారి రక్తనాళానికి తగిలింది. తలకు, యదకు, వీపుకు, కాళ్ళు, చేతులకు రక్తం సరఫరా చేయునట్టి ప్రధానమైన రక్తనాళానికి తగిలింది. కావున మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వైద్యుడిని చికిత్స చేయడం కోసం వారి వద్దకు పంపించారు. ఆ వైద్యుడు ఆ రక్త నాళాన్ని పూర్తిగా కోసివేసి, ఆ తరువాత మరల జోడించాడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అధికంగా హదీసులు విన్న అనుచరులలో హజ్రత్ ఉబై రజి ఒకరు. అందుకే చాలా మంది అనుచరులు హదీస్ పాఠములో వారి శిష్యరికం స్వీకరించేవారు. వారి శిష్యులలో అధికులు అనుచరులే ఉండేవారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ఆరుగురు ఖాజీలుండేవారు. హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి, హజ్రత్ అబూ మూసా అష్‌అరీ రజి, హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి.

హజ్రత్ ఉబై రజి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ హయాంలో హిజ్రి 22వ సం॥లో మృతి చెందారు. మరో కథనము ప్రకారము హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ హయాంలో హిజ్రి 30వ సం॥లో మృతి చెందారు. ఇదే సరియైనది. హజ్రత్ ఉబై రజి కు తుఫైల్ మరియు ముహమ్మద్ అనే ఇద్దరు కుమారులు, ఉమ్మె అమర్ అనే పేరు గల ఒక కుమార్తె కూడ ఉన్నారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 అక్టోబర్ 2020, (16 ఇఖా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఈ రోజు నేను మొదట ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ ముఅవ్విజ్ బిన్ హారిస్ రజి. హజ్రత్ ముఅవ్విజ్ రజి అన్సార్‌లలోని ఖజ్‌రజ్ శాఖకు చెందిన వారు. హజ్రత్ ముఅవ్విజ్ రజి తండ్రి పేరు హారిస్ బిన్ రిఫాఅ కాగా, తల్లి పేరు అఫ్రా బిన్తె ఉబైదహ్‌లు. హజ్రత్ ముఆజ్ రజి మరియు హజ్రత్ ఔఫ్ రజిలు హజ్రత్ ముఅవ్విజ్ సోదరులు. వీరు ముగ్గురు ఒకే తల్లిదండ్రుల పిల్లలు. ఈ ముగ్గురిని బనూ అఫ్రా అని కూడ పిలిచేవారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 5, పుట 231, ముఅవ్విజ్ బిన్ అఫ్రా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003) ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 374, ముఅవ్విజ్ బిన్ అఫ్రా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ ముఅవ్విజ్ రజి 70 మంది అన్సార్‌లతో కలసి బైఅత్ అఖ్బా సానియాలో పాల్గొన్నారని కేవలం ఇబ్నే ఇస్‌హాఖ్ గారు మాత్రమే పేర్కొన్నారు. హజ్రత్ ముఅవ్విజ్ రజి ఉమ్మె యజీద్ బిన్తె ఖైస్‌ను వివాహం చేసుకున్నారు. ఆ వివాహం ద్వారా వారికి హజ్రత్ రబీఇ బిన్ ముఅవ్విజ్ రజి మరియు హజ్రత్ ఉమైరహ్ బిన్తే ముఅవ్విజ్ రజిలు అనే ఇద్దరు కుమార్తెలు జన్మించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 374, ముఅవ్విజ్ బిన్ అఫ్రా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ ముఅవ్విజ్ తన ఇరువురు సోదరులు హజ్రత్ ముఅజ్ రజి మరియు ఔఫ్ రజిలతో కలసి బదర్ యుద్ధంలో పాల్గొను భాగ్యమును పొందారు. (ఉసాదుల్ ఘాబా, ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 5, పుట 231, ముఅవ్విజ్ బిన్ ఙఫా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003).

బనూ అఫ్రా అని పిలువబడే హజ్రత్ ముఆజ్ రజి, హజ్రత్ ఔఫ్ రజి, హజ్రత్ ముఅవ్విజ్ రజిలతో పాటు వారి స్వతంత్ర బానిస అబూ హమ్రాలకు కలపి ఒకే ఒంటె ఉండడం వలన వారు వంతుల వారిగా ఆ ఒంటెపై స్వారి చేస్తూ బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. (కితాబుల్ ముఘాజి లిల్ వాఖ్ది, సంపుటి 1, పుట 38, బద్‌రుల్ ఖితాలు, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2013).

ఈ కథనము హజ్రత్ ముఆజ్ రజి ప్రస్తావనలో కూడ తెలియజేయడం జరిగింది. కాని హజ్రత్ ముఅవ్విజ్ ప్రస్తావన కొనసాగుచున్నందున ఇక్కడ కూడ తప్పక ప్రస్తావించవలసి వచ్చింది.

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖిచారు: అబూజహల్ ఏ స్థితిలో ఉ

న్నాడో ఎవరు తెలుసుకొని వచ్చెదరు? అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం తరువాత ప్రశ్నించగా, హజ్రత్ ఇబ్నే మసూవూద్ రజి తెలుసుకొని వచ్చుటకు వెళ్ళారు. అక్కడికి చేరుకునే వరకు అఫ్రాన్ యొక్క ఇరువురు కుమారులు తమ ఖడ్గాలతో అతనిని మృత్యు ఒడిలోకి చేరునట్లు గాయపర్చారు. నీవే అబూజహల్‌వా? అని అతనిని హజ్రత్ ఇబ్నే మసూవూద్ రజి అడుగారు. హజ్రత్ అనస్ రజి మరల ఇలా తెల్పినారు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి అబూజహల్ గడ్డాన్ని పట్టుకోగా, ఇంతకన్న గొప్ప వ్యక్తిని నీవు ఎప్పుడైన హతమార్చినావా? లేదా ఇంత గొప్ప వ్యక్తిని మీ జాతి వారు ఎప్పుడైన హతమార్చినారా? అని అబూజహల్ వారిని అడిగాడు. (సహీ బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతల్ అబీ జహల్, హదీస్ సంఖ్య 3962).

ఇది బుఖారికి చెందిన కథనము. హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ షాః వలిఉల్లాహ్ గారు ఈ కథనాన్ని విశ్లేషిస్తూ ఇలా తెల్పినారు: కొన్ని కథనాలలో అఫ్రా ఇరువురు కుమారులు హజ్రత్ ముఅవ్విజ్ రజి మరియు హజ్రత్ ముఆజ్ రజిలు అబూజహల్‌ను హతమార్చగా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ అబూజహల్ తలను మొండం నుండి వేరుచేసినట్లు గలదు. ఇమామ్ ఇబ్నే హజర్ మాత్రం హజ్రత్ ముఆజ్ బిన్ అమర్ రజి మరియు హజ్రత్ ముఆజ్ బిన్ అఫ్రా రజి తీవ్రముగా గాయపర్చిన తరువాత, హజ్రత్ ముఅవ్విజ్ రజి బిన్ అఫ్రా కూడ తరువాత వచ్చి అబూజహల్‌పై దాడి చేసి అతనిని తుదముట్టించ వచ్చును అని తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. (సహీ బుఖారి, కితాబ్ ఫర్జుల్ ఖమ్స్, బాబ్ మన్ లం యఖ్మిస్ అల్ అస్లాబ్... హదీస్ 3141, సంపుటి 5, పుట 491, అనుబంధం, ఉర్దు తర్జుమా ప్రచురణ నజారత్ ఇషాఅత్ ఖాదియాన్ రబ్వా).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు అబూజహల్ హత్య చేయబడిన విషయాన్ని తెల్పుచూ ఒకచోట ఈ విధముగా తెలిపారు: మానవుడు ఒక వస్తువును తలచుకుంటూ అది తనకు ప్రయోజనాన్ని చేకూర్చుతుందని చాలా ఆనందిస్తూ ఉంటాడు. కాని అదే అతని వినాశనానికి, అంతానికి కారణమవుతుందనే విషయాన్ని గుర్తించలేకపోతాడు. మక్కాకు చెందిన అవిశ్వాసులు బదర్ ప్రాంతానికి చేరుకొని ముసల్మానులను నామ రూపాలు లేకుండా చేస్తాము అని భావించారు. అంతటితో ఆగకుండా ముసల్మానులను హతమార్చిన తరువాతే వెనుదిరుగాలి, ఇష్టం వచ్చినంతగా మద్యం త్రాగుతూ పండుగా చేసుకోవాలి అని అబూజహల్ విర్రవీగుతూ ప్రగల్భాలు పలికాడు. పైగా మక్కాకు చెందిన అవిశ్వాసులు మదీనా ప్రజలను అతి చులకన భావంతో చూసేవారు. కాని చివరికి మదీనాకు చెందిన ఆ ఇరువురు నవయువకుల చేతిలోనే అబూజహల్ హతమార్చబడ్డాడు. అరబ్ సాంప్రదాయం ప్రకారం ఒకవేళ యుద్ధంలో వారి నాయకుడు మృతి చెందినచో వారి తలను పొడుగాటి మెడతో కోసేవారు. తద్వారా ఇతడు వారి నాయకుడని గుర్తుపట్టుటకు ఆ తను ఒక చిహ్నముగా భావించేవారు. కాని అతనికి అనగా అబూజహల్‌కు అలా తన చివరి కోరిక కూడ తీర్చుకొను భాగ్యం లేక, ఎంతో ఈర్ష్యతో తుది శ్వాస వీడవలసి వచ్చింది. అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి అతనిని చూసినప్పుడు అతడు జీవచ్ఛవంలా, తీవ్రగాయాలతో పడిఉన్నాడు. నీ పరిస్థితి ఏమిటి? అని అతనిని అడుగగా, మదీనాకు చెందిన కూరగాయలు, ఆకు కూరలు పండిస్తూ, వ్యవసాయం చేసుకునే ఒక సాధారణ రైతు యొక్క ఇద్దరు కుమారులు నన్ను హతమార్చారు అనే బాధ తప్ప నాకు మరేలాంటి బాధలేదు అని అబూజహల్ సమాధాన మిచ్చాడు. మక్కా వారి దృష్టిలో వ్యవసాయ రైతులకు తక్కువ స్థానం ఉండేది. మదీనాకు చెందిన ఇలాంటి రైతులకు యుద్ధంను గూర్చి, యుద్ధ నైపుణ్యంను గూర్చి ఏం తెలుస్తుంది? అని మక్కా వారు భావించేవారు. కాని చివరికి వారిని హతమార్చి, వారి అహంకారాన్ని అణివేసింది ఎవరు?. మదీనా వాసులే కదా!. కేవలం మదీనా వాసులే కాదు, అది కూడ ఎలాంటి యుద్ధ అనుభవం, ప్రావీణ్యతలు లేని ఇద్దరు నవయువకులు మాత్రమే. నీకు ఏదైన చివరికి కోరిక ఉన్నదా? అని అబ్దుల్లాహ్ అడుగగా, నా తలను పొడుగాటి మెడతో కోసివేయుము అని అతడు తన కోరికను తెల్పినాడు. అందుకు అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి నీకు ఉన్న ఈ చివరి కోరికను కూడ నేను నెరవేరనీయను అని అతని తలను మెడపై భాగం వరకు కోసివేసెను. మద్యం సేవిస్తూ అలా పండుగా చేసుకోవాలని విర్రవీగిన వారు శోక సముద్రంలో మునిగిపోయారు, చివరికి వారు అంతకు ముందు త్రాగిన మద్యం కూడ సరిగా ఒంటికి పట్టకుండానే వ్యర్థమైపోయింది. (ఖుత్బాతే మహ్మూద్ (ఖుత్బాతే ఈదుల్ ఫితర్) సంపుటి 1, పుట11)

బదర్ యుద్ధంలో హజ్రత్ ముఅవ్విజ్ రజి పోరాడుతూ పోరాడుతూ వీరమరణం పొందారు. వీరిని అబూ ముసాఫిఅ అనే వ్యక్తి హతమార్చగా వీరు రజి అమరులైనారు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహబ, సంపుటి 4, పుట 1442, ముఅవ్విజ్ బిన్ అఫ్రా, దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి. హజ్రత్ ఉబై రజిఅన్సార్‌లోని ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ ముఆవియా కుటుంబానికి చెందిన వారు. హజ్రత్ ఉబై రజితండ్రి పేరు కఅబ్ బిన్ ఖైస్ మరియు తల్లి పేరు సుహైలా బిన్తే అస్వద్. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజికు రెండు పేర్లు గలవు. ఒకటి అబూ మున్జిర్, ఈ పేరును స్వయముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నామకరణం చేశారు. రెండవది అబూ తుఫైల్. వీరి కుమారుని వలన హజ్రత్ ఉమర్ రజి వారికి ఆ పేరును పెట్టారు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 168-139, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016).

హజ్రత్ ఉబై రజి సాధారణ ఎత్తులో ఉండేవారు. హజ్రత్ ఉబై రజి తల వెంట్రుకలు మరియు గడ్డము తెల్లగా ఉండేవి. వేశాధరణతో తన వృద్ధాప్యాని మార్చుకొనుటకు ప్రయత్నించేవారు కాదు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 378, మక్తబ దాఉల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017). అనగా వారు రంగులు వేస్తూ తన వృద్ధాప్యంను దాచుకునే ప్రయత్నం చేసేవారు కాదు. హజ్రత్ ఉబై రజి 70 మంది అనుచరులతో కలసి బైఅత్ అక్బా సానియాలో పాల్గొన్నారు. ఇస్లాంను స్వీకరించుటకు పూర్వమే హజ్రత్ ఉబై రజి చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. ఇస్లాంను స్వీకరించిన తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించునట్టి దైవవాణిని వ్రాసే భాగ్యమును హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి పొందారు. హజ్రత్ ఉబై రజి మరియు హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ రజిల మధ్య హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదర భావంను నెలకొల్పినారు. మరొక కథనము ప్రకారం ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి మధ్య సోదరత్వంను ఏర్పర్చినట్లు గలదు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 378, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017).

హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజిను గూర్చి ఉబైకు ఖుర్ఆన్ చదివి వినిపించమని అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదేశించినట్లుగా ఒక కథనము కూడ గలదు. అందుకే నా సమాజంలో అందరి కన్న గొప్ప పారయణుడు ఉబై బిన్ కఅబ్ రజి అని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొనియాడారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 378, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017).

ఈ కారణం చేతనే వారికి ఖుర్ఆన్ విజ్ఞానం చాలా ఉన్నదని వారిని గూర్చి చెప్పుకోవడం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన అనేక కథనాలు ముందు ముందు వస్తుంటాయి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు ఈ విధముగా తెలిపారు: హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా సమాజంలో పరాయణం చేయు నలుగురు వ్యక్తులలో ఒకరు. అనగా ఎవరైన పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్చుకోద లచినచో వారి నుండి నేర్చుకోగలరు అని అర్థం.

(తఫ్సీరే కబీర్ సంపుటి 10, 84).

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెల్పినారు: "హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ క్రింది 15 మంది లేఖకులతో పవిత్ర ఖుర్ఆన్‌ను వ్రాయించేవారని చారిత్రక ఆధారాల

ద్వారా తెలుస్తుంది. వారి పేర్లు ఈ విధముగా గలవు: జైద్ బిన్ సాబిత్ రజి, ఉబై బిన్ కఅబ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ సఅద్ బిన్ ఉబై సరహ్ రజి, జుబైర్ బిన్ అవామ్ రజి, ఖాలిద్ బిన్ సయీద్ బిన్ ఆస్ రజి, అబాన్ బిన్ సయీద్ అల్ ఆస్ రజి, హంజల బిన్ రబిఇ అల్ అసది రజి, ముఅఖ్భిబ్ బిన్ అబి ఫాతిమా రజి, అబ్దుల్లాహ్ బిన్ అర్కమ్ జహరి రజి, షుర్‌హబీల్ బిన్ హస్నా రజి, అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజిలు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించిన వెంటనే వీరిలో ఒకరిని పిలిపించి వెంటనే అట్టి దైవవాణిని వ్రాయించేవారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 425-426).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: పవిత్ర ఖుర్‌ఆన్‌ను బోధించుటకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరు ఖుర్‌ఆన్ మొత్తాన్ని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేర్చుకొని ఇతరులకు నేర్పించేవారు. వీరి ద్వారా నేర్చుకున్న అనేక మంది అనుచరులు కూడ ఇతరులకు ఖుర్‌ఆన్‌ను నేర్పించేవారు. వీరు నలుగురు ప్రముఖ బోధకులు, వీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖుర్‌ఆన్ షరీఫ్ నేర్చుకొని, ఇతరుకు నేర్పించేవారు. ఆ నలుగురు ప్రధాన బోధకుల పేర్లు ఈ విధముగా గలవు: 1 అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి, 2 సాలిం మౌలా అబి హుజైఫా రజి, 3 ముఆజ్ బిన్ జబల్ రజి,4 ఉబై బిన్ కఅబ్ రజి. వీరు మొదటి ఇరువురు ముహాజిర్లు కాగా, తరువాత పేర్కొబడిన ఇరువురు అన్సార్‌కు చెందిన వారు. వృత్తి పరంగా అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి ఒక కూలి. సాలిం రజి స్వతంత్ర బానిస, ముఅజ్ బిన్ జబల్ రజి, ఉబై బిన్ కఅబ్ రజి మదీనా సంపన్నుల వర్గానికి చెందిన వారు. మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని వారికి అనుగుణముగా బోధకులను ఏర్పాటు చేశారు. ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పినట్లు ఒక కథనము గలదు: **ఖుజూల్ ఖుర్‌ఆన మిన్ అర్బఅతిన్ (మిన్) అబ్దిల్లాహి బినిల్ మసూవూదిన్ వ సాలిమిన్ వ ముఅజిబిని జబలిన్ వ ఉబై బిన్ కఅబిన్** అనగా ఖుర్‌ఆన్‌ను నేర్చుకోదలచిన వారు అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి, సాలిం రజి, ముఆజ్ బిన్ జబల్ రజి, ఉబై బిన్ కఅబ్ రజిల నుండి నేర్చుకోండి అని అర్థం. ఈ నలుగురు అనుచరులు ఖుర్‌ఆన్ మొత్తాన్ని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేర్చుకున్నారు. లేదా ప్రవక్తకు వినిపించి తప్పిదాలను సరి చేసుకున్నారు. కాని ఈ నలుగురు అనుచరులు కాకుండా ఇతర అనేక మంది అనుచరులు కూడ స్వయముగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎంతో కొంత ఖుర్‌ఆన్ భాగమును నేర్చుకున్నారు". (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 427-428).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో లం యకునిల్లజీన కఫరూ మిన్ అహలిల్ కితాబి అధ్యాయాన్ని నీకు నేర్పించాలని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించాడని అన్నారు. అందుకు హజ్రత్ ఉబై రజి నా పేరు తీసుకున్నాడా? అని ఆశ్చర్యంతో అడుగగా, అవును అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానం ఇచ్చారు. ఈ సమాధానంను విన్న తరువాత హజ్రత్ ఉబై రజి ఏడ్చారు. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబిల్ అన్సార్, బాబ్ మనాకిబ్ ఉబై బిన్ కఅబ్, హదీస్ సంఖ్య 3809).

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజిఈ విధముగా ఉల్లేఖించారు: ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో ఇలా అన్నారు: "నీకు ఖుర్‌ఆన్‌ను నేర్పించాలని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించాడు." అందుకు హజ్రత్ ఉబై రజి అల్లాహ్ తాలా మీ ముందు నా పేరును పలికాడా? అని అడుగగా, అవును అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానం ఇచ్చారు. అందుకు మరల హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఇరు లోకాల సంరక్షకుడైన అల్లాహ్ నా పేరును ఉచ్చరించాడా? అని అడుగగా, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. ఈ విషయం తెలియగానే హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి కళ్ళలో నుండి కన్నీరు కారాయి. (సహి బుఖారి, కితాబు తఫ్సీర్, బాబ్ సూరఅ లం యకున్, హదీస్ 4961).

ఈ విషయంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు తమ పదాలలో ఈ విధముగా తెలిపారు: వారు ఇలా తెలిపారు. అబూ హయ్యు బద్రీగారు ఈ విధముగా ఉల్లేఖించారు. లం యకుని అధ్యాయం మొత్తానికి మొత్తం అవతరించింది. అనగా ఈ అధ్యాయం మొత్తం ఒకేసారి అవతరించినది. అప్పుడు జిబ్రాయీల్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో " ఈ అధ్యాయాన్ని ఉబై బిన్ కఅబ్ రజికు నేర్పించమని అల్లాహ్ తాలా మీకు చెప్పమని అదేశించాడు" అని వివరించారు. అందుకు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో " నేను ఈ అధ్యాయాన్ని నీకు నేర్పించాలని అల్లాహ్ తాలా అదేశించినట్లుగా నాకు జిబ్రాయీల్ తెల్పినాడు" అని అన్నారు. అందుకు ఉబై బిన్ కఅబ్ రజి ఓ దైవ ప్రవక్త! అల్లాహ్ తాలా సన్నిధిలో నా పేరు తీసుకోబడిందా? అని అడిగి తెలుసుకోగా, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు సంతోషంతో ఉబై బిన్ కఅబ్ రజి ఆనంద బాష్పాలు కార్చారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 342).

మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హజ్రత్ ఉమర్ రజి ఈ విషయాన్ని అనేసార్లు గుర్తు చేశారు. ఒకసారి మస్జిద్-ఏ- నబ్వీలోని పీఠంపై నిలబడి అందరి కన్న గొప్ప పారయణుడు ఉబై బిన్ కఅబ్ రజి అని తెలిపారు. మరొక సందర్భములో హజ్రత్ ఉమర్ సిరియాకు ప్రయాణిస్తుండగా, దమిష్కస్ ప్రాంతంలోని ఒక నగరమైన జాబియా ప్రాంతంలో జుమా ప్రసంగాన్ని ఇస్తూ మన్ అరాద అల్ ఖుర్‌ఆన ఫల్ యఅతి ఉబయ్యన్ అనగా ఖుర్‌ఆన్ నేర్చుకోవాలనే కుతూహలం ఉన్నవారు ఉబై వద్ద నేర్చుకోగలరు అని పలికారు. (సీర స్సహాబ, సంపుటి 3, పుట 149, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి)(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 91).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో అన్సార్‌లకు చెందిన నలుగురు అనుచరులు ఖుర్‌ఆన్ మొత్తాన్ని కంఠస్తం చేశారు. వారి పేర్లు ఈ విధముగా గలవు: హజ్రత్ ఉబై బిన్ కఅబ్‌రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ అబూ జైద్ రజి మరియు హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి. ఇది బుఖారికి చెందిన హదీస్. (సహి బుఖారి, కితాబుల్ మనాఖిబుల్ అన్సార్, బాబ్ మనాకిబ్ జైద్ బిన్ సాబిత్, హదీస్ సంఖ్య 3810, అనువాదం సంపుటి 7, పుట 290, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: అన్సార్‌లలోని ప్రముఖ ఖుర్‌ఆన్ కంఠస్తుల పేర్లు ఈ విధముగా గలవు: ఉబాదహ్ బిన్ సామత్ రజి, ముఆజ్ రజి, మజ్మఅ బిన్ హారిస రజి, ఫాజాల బిన్ ఉబైదహ్ రజి. ముసల్మా బిన్ ముఖ్లద్ రజి, అబూ దర్దా రజి, అబూ జైద్ రజి, జైద్ బిన్ సాబిత్ రజి, ఉబై బిన్ కఅబ్ రజి, సఅద్ బిన్ ఉబాదహ్ రజి మరియు ఉమ్మే వర్కా రజి. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 430).

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు: నా సమాజంపై అందరి కంటే ఎక్కువగా హజ్రత్ అబూబకర్ రజి కరుణా స్వభావంను కల్గి ఉన్నారు. దేవుని ధర్మం విషయంలో అందరి కంటే ఎక్కువ బాధ్యత హజ్రత్ ఉమర్ రజి పాటిస్తుంటారు. అనగా వారికి నియమ నిబంధనలు పాటించు విషయంలో కఠినముగా వ్యవహరించు అలవాటు గలదు. అందరికంటే ఎక్కువ సౌమ్యంగా హజ్రత్ ఉస్మాన్ రజి ఉంటారు. హజ్రత్ ఉస్మాన్ రజి సౌమ్యతలో ఉన్నత ప్రామాణికాలను పాటిస్తుంటారు. హలాల్ (సమ్మతించబడిన) హరామ్ (నిషేదించబడిన) విషయాల ఎక్కువ పరిజ్ఞానము హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజికు గలదు. ప్రతి సమాజానికి ఒక

న్యాసుడు ఉంటాడు. ఈ సమాజానికి న్యాసుడు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరాహ్ రజి. (జామిఅ తిర్మిజి, అబ్వాబ్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ ముఆజ్ బిన్ జబల్ ... హదీస్ 3790) హజ్రత్ ఉబైదహ్ రజిగారిని గూర్చి ఇంతకు ముందే ప్రస్తావించబడింది.

మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్తానం చేసిన తరువాత హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజియే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మెదటి లేఖకుడిగా కొనసాగారు. ఆ కాలంలో పుస్తకం చివరిలో లేదా పత్రాలు వ్రాసిన తరువాత క్రింది భాగంలో లేఖకుల పేర్లు వ్రాసే ఆచారం ఉండేది కాదు. మొట్ట మొదటి సారిగా ఉబై బిన్ కఅబ్ రజియే ఈ ఆచారానికి శ్రీకారం చుట్టారు. వారి తరువాత అనేక మంది మహాత్ములు వారిని అనుసరించారు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 170, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016)( సీర స్సహాబ, సంపుటి 3, పుట 158, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి)

అనగా లేఖకులు కేవలం లిఖించేవారే గాని వారి పేరును వ్రాసుకునే వారు కాదు. హజ్రత్ ఉబై రజిమొట్టమొదటి సారిగా లేఖనం చేసిన తరువాత తమ పేరును లేఖనం క్రింద వ్రాసుకోగా, అలా వారిని చూసి ఇతర అనుచరులు కూడ వారి వారి లేఖనాల క్రింద వారి పేర్లను వ్రాసుకోవడం ప్రారంభించారు. అలా ఈ సంప్రదాయం కొనసాగుతూ వచ్చింది.

హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వింటూ ఒక్కొక్క సూక్తిని కంఠస్తం చేసుకుంటూ వచ్చారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి ఆసక్తిని చూస్తూ వారికి నేర్పించుటకు ప్రత్యేక శ్రద్ధను కనబర్చారు. ప్రవక్తుత్వ వైభవం గొప్ప గొప్ప అనుచరులను కూడ ప్రశ్నలు అడుగకుండా నిలువరించేది. కాని హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి నిర్భయముగా ప్రశ్నలు అడిగేవారు. అలా అని అర్థం లేని ప్రశ్నలు అడిగేవారు కాదు, ప్రవక్తుత్వ వైభవ స్థాయిని, గౌరవమును దృష్టియందు ంచుకొని అడుగవలసిన విధముగా ప్రశ్నించేవారు. కాని భయపడేవారు కాదు. వారిలో ఉన్నటు వంటి ఈ ఆసక్తిని చూసి కొన్ని సార్లు స్వయముగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే ప్రశ్నల పరంపరను ప్రారంభించేవారు. ప్రశ్నలు అడుగకుండానే సమాధానాలు ఇచ్చేవారు.

(సేకరణ సీర స్సహాబ, సంపుటి 3, పుట148, మక్తబ దారుల్ ఇషాఅతను ఉర్దు బాజార్ కరాచి).

ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఫజర్ నమాజ్‌ను చదివించారు. ఆ నమాజ్‌లో ఒక సూక్తిని చదవడం మర్చిపోయారు. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి నమాజ్ ప్రారంభం నుండి పాల్గొనలేక పోయారు, బహుశ మధ్యలో వచ్చి చేరవచ్చును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ పూర్తి చేసిన తరువాత నమాజ్‌లో నేను పఠించిన సూక్తులను ఎవరైన శ్రద్ధతో విన్నారా? అని ప్రశ్నించారు. అందుకు అందరు మౌనాన్ని ప్రదర్శించారు. అప్పుడు ఉబై బిన్ కఅబ్ ఎక్కడ? అని మరల హుజూర్ (స) ప్రశ్నించారు. అప్పటి వరకు బహుశా హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి నమాజ్ పూర్తి చేశారు. బహుశా రెండవ రకాత్‌లో పొరపాటున చదవడంను మర్చిపోయి ఉండవచ్చును. అందుకే నమాజ్‌లో తరువాత పాల్గొన్నప్పటికి హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఆ పఠనమును విని ఉండవచ్చును. మొత్తానికి ఉబై బిన్ కఅబ్ రజి నమాజ్‌ను పూర్తి చేసిన తరువాత, మీరు ఫలాన సూక్తిని పఠించడం మర్చిపోయారు అని సమాధానం ఇచ్చారు. ఉబై రజి ఇలా అన్నారు: ఓ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఫలాన సూక్తిని పఠించలేదు, ఆ సూక్తి రద్దు చేయబడినదా? లేకా చదవడం మర్చిపోయారా? అని అడిగి తెలుసుకున్నారు. అందుకు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మర్చిపోయాను అని తెలిపారు. ఆ తరువాత ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్‌రజిను ఉద్దేశిస్తూ నీవు కాకుండా మరెవరు కూడ అంతగా శ్రద్ధను చూపరనే విషయం నాకు తెలుసు అని అన్నారు. (సీర స్సహాబ, సంపుటి 3, పుట 148, మక్తబ దారుల్ ఇషాఅత్, ఉర్దు బాజార్ కరాచి).

హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను మస్జిద్‌లో ఉండ గానే ఒక వ్యక్తి లోనికి వచ్చి నమాజ్ చదవడం ప్రారంభించాడు. నమాజ్‌లో ఆ వ్యక్తి ఎంతో మంచిగా సూక్తులను పఠించాడు. ఇంతలోనే మరొక వ్యక్తి లోనికి వచ్చాడు. అతడు నమాజ్‌లో ఇంతకు ముందు పఠించిన వ్యక్తి విధానానికి భిన్నముగా సూక్తులను పఠించాడు. అలా నమాజ్ తరువాత మేము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాము. వారిలో నేను ఓ ప్రవక్త! ఫలాన వ్యక్తి ఖుర్ఆన్‌లో ఉన్నటుగా నమాజ్‌లో పఠనం చేశాడు, నాకు మంచిగా అనిపించింది. కాని అతడి తరువాత వచ్చిన రెండవ వ్యక్తి మొదటి వ్యక్తికి భిన్నమైన విధముగా పఠనం చేశాడు అని విన్నవించాను. అందుకు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇరువురితో మీరు ఇరువురు పఠనం చేశారా అని ప్రశ్నించగా, వారు ఇరువురు అవును అని సమాధానం ఇచ్చారు. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మరల ఒకసారి నా ముందు చదివి వినిపించండి అని ఆదేశించారు. వారు ఇరువురు కూడ ఖుర్ఆన్ సూక్తులను చదివి వినిపించారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇరువురు పఠించిన విధానం సరైనదే అని అన్నారు. అనగా మీరు సరైన విధముగానే చదివారు అని వారిని కొనియాడారు. అలా నా అభిప్రాయాన్ని ఖండించారు. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి మరల ఇలా అన్నారు: రెండవ వ్యక్తి తప్పుగా పఠించాడని నేను వ్యక్త పర్చిన అభిప్రాయాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖండిస్తూ, వారు ఇరువురు సరైన విధముగానే పఠించారని నిర్ధారించినప్పుడు మూర్ఖత్వపు కాలములో కూడ గురికానంతగా నేను అవమానానికి గురైనట్లు భావించాను. ఆ సమయంలో నేను పడిన అవమానంను నా జీవితంలో ఎన్నడు పడలేదు. అవమానంతో నేను సిగ్గుపడుతున్న సమయంలో నాలో కల్గిన మార్పును నా ముఖము ద్వారా పసిగట్టి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నా యదపై చేయి వేశారు. అప్పటికే నేను భయంతో చెమటలు కార్చుతున్నాను. భయంతో వైభవోపేతుడైన అల్లాహ్‌ను చూస్తున్నట్లు అనిపించినది. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు. ఓ ఉబై! ఒకే విధమైన పఠనంతో ఖుర్ఆన్‌ను పూర్తి చేయాలని నాకు సందేశం అందడం జరిగింది. అందుకు నేను నా సమాజీకుల కొరకు సౌలభ్యాన్ని కల్పించమని కోరుకున్నాను. అందుకు రెండు విధాల పఠనంతో ఖుర్ఆన్‌ను పఠించాలని మరల సందేశం అందించాడు. అందుకు నేను మరల నా సమాజీకుల కొరకు సౌలభ్యాన్ని కల్పించమని కోరుకున్నాను. అప్పుడు ఏడు విధానాల పఠనంతో ఖుర్ఆన్‌ను పఠించాలని సందేశం అందినది. అప్పుడు ప్రతి ప్రశ్నకు బదులుగా దుఆ చేయు అవకాశం లభించినదని నాకు తెలుపడం జరిగింది. అనగా జిబ్రాయీల్ దేవదూత నాతో “ప్రతి పఠనంనకు బదులుగా ఒక దుఆకు అవకాశంను కల్పించడం జరిగింది అనే సందేశాన్ని అల్లాహ్ ఇవ్వమన్నాడు, కావున మీకు ఏమి కావాలో కోరుకోండి” అని తెలుపగా, అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “ఓ అల్లాహ్! నా సమాజాన్ని క్షమించుము. ఓ అల్లాహ్ ! నా సమాజాన్ని క్షమించుము అని దుఆ చేశాను అని, మూడవ దుఆను మాత్రం అందరు నన్ను ఆశ్రయించు దినము కొరకు భద్రపర్చుకున్నాను. ఆ రోజు చివరికి ఇబ్రాహీం గారు కూడ నన్ను ఆశ్రయించును” అని తెలిపారు. (సహి ముస్లిం కితాబు స్వలాతు ముసాఫిరీన్ వ ఖస్రాహా బాబ్ బయాన్ అనిల్ ఖుర్ఆన్..... ముతర్జిదమ్ నూర్ ఫౌండేషన్, సంపుటి 3, పుట 308-309).

హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజికు పరాయణం చేయుటలో గల నేర్పును గూర్చి మనం ఈ కథనము ద్వారా అంచనా వేయవచ్చును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజితో ఖుర్ఆన్ పరాయణం చేయించేవారు. ఈ క్రమంలోనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించిన సంవత్సరము కూడ ఉబై బిన్ కఅబ్ రజికు ఖుర్ఆన్ పారాయణం చేసి వినిపించారు. మరల ఇలా తెలిపారు: ఉబైకు ఖుర్ఆన్ చదివి వినిపించమని జిబ్రాయీల్ కోరెను. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 149, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజికు ఖుర్ఆన్ చదివి వినిపించారు. మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన కాలంలో హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఒక ఈరానీయుడికి ఖుర్ఆన్ నేర్పించేవారు. అతనికి ఇన్న షజరత జ్జఖూమి తఅమున్ అసీమ్ అనే సూక్తి నేర్పుచుండగా, వారు అసీమ్ అని పలుకలేక పోయేవారు. సీన్ అనే పదాన్ని ఆ ఈరానీయుడు సరిగా పలుక లేక పోవు చున్నాడు. సీన్ అనే పదం పలుక రాకపోవడంతో ఆ వ్యక్తి అసీమ్‌కు బదులుగా యతీమ్ అని పలుకసాగాడు. ఆ వ్యక్తికి ఎలా నేర్పాలి? అని హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఆందోళన చెందుతుండగా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్ళుచూ వారి ఆందోళనను చూసి అక్కడే నిలబడి పోయారు. ఆ ఈరానీయుడి నోటి వెంట ఆ పదాలను విని, ఉబై రజితో ఇలా అన్నారు: తఅమే తఅజీమ్ అని జోయే అనే అక్షరంతో అతనిని పలికించమని సూచించారు. అందుకు ఉబై రజి ఆ వ్యక్తితో అలా చదువమని కోరగా ఆ వ్యక్తి అసీమ్ అని సరిగా చదివాడు. అలా ఆ వ్యక్తిని తఅజీమ్ పలుకమని కోరగా అతడు అసీమ్ అని ఎంతో స్పష్టముగా పలికాడు. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై రజితో ఇలా అన్నారు: అతని భాష ఉచ్ఛరణకు అనుగుణముగా ఉండే విధముగా అతనికి ఖుర్ఆన్‌ను నేర్పించమని, తద్వారా అతడు సరైన విధముగా ఖుర్ఆన్‌ను చదవగలడని సూచించారు. అలా ఆ వ్యక్తితో అక్షరాలను పలికించినచో అల్లాహ్ తాలా వాటికి ఫలితముగా నీకు పుణ్యమును ప్రసాదించును అని తెల్పినారు. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 152, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుక్రవారం రోజున జుమా ప్రసంగాన్ని ఇస్తూ, బరఅత్ అధ్యాయాన్ని పఠించారు. ఈ అధ్యాయము అవతరించిన విషయం హజ్రత్ అబూ దర్దా రజి, హజ్రత్ జర్ రజిలకు తెలియదు. ప్రసంగం కొనసాగుచున్న సమయంలోనే వారు హజ్రత్ ఉబై రజిను ఈ అధ్యాయం ఎప్పుడు అవతరించినది?, ఇంత వరకు మేము ఎప్పుడు దీనిని వినలేదు అని అడిగారు. అందుకు హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి వారిద్దరిని మౌనంగా ఉండమని సైగా చేశారు. నమాజ్ తరువాత ఆ ఇరువురు మహాత్ములు తమ ఇంటికి తిరిగి వెళ్ళుచూ ఉబైబిన్ కఅబ్ రజితో నీవు మా ప్రశ్నకు సమాధానం ఎందుకు ఇవ్వలేదు? అని అడిగారు. అందుకు ఉబై రజి ఈ రోజు మీరు చేసిన చిలిపి పనులకు మీ నమాజ్ స్వీకరించబడలేదు అని వారితో అన్నారు. అది విని వారు ఇరువురు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని, ఉబై రజి ఇలా అన్నాడని విన్నవించుకున్నారు. అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవును ఉబై రజి నిజమే చెప్పాడు. మీరు జుమా ప్రసంగంలో మాట్లాడకుండా ఉండవలసింది అని నచ్చజెప్పారు. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 157, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి ఇలా ఉల్లేఖించారు: ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా అడిగారు: ఓ అబూ మున్జిర్! మీ వద్ద ఉన్నటు వంటి దైవ గ్రంథములో అన్నిటి కంటే గొప్ప సూక్తి ఏదో మీకు తెలుసునా?. అందుకు హజ్రత్ ఉబై రజి అనబడే నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్తకే బాగుగా తెలుయును అని సమాధానం ఇచ్చాను. మరల ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూ మున్జిర్! మీ వద్ద ఉన్నటువంటి దైవ గ్రంథములో అన్నిటి కంటే గొప్పసూక్తి ఏదో మీకు తెలుసునా? అని ప్రశ్నించారు. రెండవ సారి ప్రశ్నించినపుడు అల్లాహు లా ఇలాహా ఇల్లాహువ అల్ హయ్యుల్ ఖయ్యూమ్ అని నేను సమాధానం ఇచ్చాను. మరల వారిట్లు తెలిపారు: అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా యదపై చేయివేసి ఓ అబూ మున్జిర్! దేవుని సాక్షిగా, నీకు నీ విజ్ఞానం శుభమును కల్గజేయును గాకా! అని దుఆ చేశారు. (సహీ ముస్లిం కితాబుస్సలాతుల్ ముసాఫిరీన్ వ ఖిస్రా, బాబ్ ఫజల్ సూరతు కఅఫ్ వ ఆయతుల్ కుర్సీ, ముతర్జిమ్ నూర్ ఫౌండేషన్ సంపుటి 3, పుట 300)

ఆపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది, నీవు చాలా మంచి సమాధానంను ఇచ్చావు అని అన్నారు. ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన కాలంలో హజ్రత్ ఉబై రజి హజ్రత్ తుఫైల్ బిన్ అమర్ దోసికి ఖుర్ఆన్‌ను నేర్పించారు. ఫలితముగా వారు ఒక విల్లును బహుకరించారు. హజ్రత్ ఉబై రజిఆ విల్లును తన భుజానికి తగిలించుకొని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విల్లును ఎక్కడి నుండి తీసుకవచ్చావు అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉబై ఒక శిష్యుడు బహుకరించాడు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బహుమానాన్ని తిరిగి ఇచ్చివేయుము. ఇకపై ఇలాంటి బహుమానాలను స్వీకరించకూడదు అని హితబోధ చేశారు. అదే విధముగా మరొక శిష్యుడు వారికి వస్త్రాలను బహుకరించాడు, అప్పుడు కూడ పైన తెల్పిన విధముగానే హితబోధ చేయడం జరిగింది. కావున ఆ తరువాత అన్ని రకాల బహుమతుల నుండి దూరం ఉండసాగారు. అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్పించినందుకు ఎలాంటి బహుమానంను తీసుకోకూడదు. సిరియా దేశస్తులు వారి వద్ద ఖుర్ఆన్‌ను నేర్చుకునేవారు, పైగా మదీనా లేఖకుల ద్వారా వ్రాయించుకునేవారు. అలా వ్రాయించు కున్నందుకు ప్రతిఫలముగా సిరియా దేశస్తులు ఆ లేఖకులను తమతో పాటు విందుకు అహ్వానించేవారు. తమతో కూర్చోబెట్టుకొని వారికి విందు ఇచ్చేవారు. ఇదే లేఖకులకు ఇచ్చు ప్రతిఫలము. అయినా కూడ హజ్రత్ ఉబై రజి ఒక్కసారి కూడ వారి విందును స్వీకరించలేదు. సిరియా దేశపు వంటలు ఎలా ఉన్నాయి? అని ఒకసారి హజ్రత్ ఉమర్ రజి వారిని అడిగి తెలుసుకోగా, నేను వారి వద్ద ఏనాడు భోజనం చేయలేదు, నా వంటను నేనే వండుకునే వాడిని అని హజ్రత్ ఉబై రజి సమాధానం ఇచ్చారు. (సీర స్సహాబ, సంపుటి 3, పుట 151-152, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి)

హజ్రత్ ఉబై రజి బదర్, ఉహద్, ఖందఖ్ మొ॥అన్ని యుద్ధాలలో మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 378, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2017).

ఉహద్ యుద్ధంలో ఒక బాణం వారి రక్తనాళానికి తగిలింది. తలకు, యదకు, వీపుకు, కాళ్ళు, చేతులకు రక్తం సరఫరా చేయునట్టి ప్రధానమైన రక్తనాళానికి తగిలింది. కావున మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వైద్యుడిని చికిత్స చేయడం కోసం వారి వద్దకు పంపించారు. ఆ వైద్యుడు ఆ రక్త నాళాన్ని పూర్తిగా కోసివేసి, ఆ తరువాత మరల జోడించాడు. (సీర స్సహాబ, సంపుటి 3, పుట 151-152, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి)(ఉర్దు లుఘత్, సంపుటి 22, పుట 29, ఉర్దు లుఘత్ బోర్డు కరాచి) (కహల్ లెక్సికన్ అండర్ వర్డ్).

ఉహద్ యుద్ధంలో జరిగిన ఈ ఘటనను ఇంతకు ముందు కూడ ప్రస్తావించాను. ఇక్కడ కూడ సంక్షిప్తముగా ప్రస్తావించెదను. ఉహద్ యుద్ధం ముగిసిన తరువాత “ వెళ్ళి గాయపడిన వారి స్థితిగతులను గూర్చి తెలుసుకొని రమ్ము” అని మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ జిను పంపారు. వారు గాయపడిన వారిని వెతుకుతూ

| ఇమామ్ వాఖ్యములు | “ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | “ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ముందుగా హ్రజత్ సఅద్ బిన్ రబీఇ రజి వద్దకు చేరుకున్నారు. అప్పటికే వారు చాలా తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుచు, తుదిశ్వాస విడుచుటు సిద్ధముగా ఉన్నారు. ఉబై రజి వారి వద్దకు వెళ్ళి మీ కుటుంబ సభ్యులకు ఏమైన సందేశాన్ని ఇవ్వాలను కుంటున్నారా? అని అడిగారు. అందుకు హ్రజత్ సఅద్ రజి చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నారు: ముసల్మానులలో ఎవరైన ఇటు వైపు వచ్చినచో సందేశం ఇచ్చెదను అని నేను ఎదురు చూస్తున్నాను. మరల ఇలా అన్నారు: నా చేతిలో చెయ్యి వెయ్యుము, నా సందేశాన్ని తప్పకుండా చేరవేస్తానని నాతో వాగ్దానం చేయుము అని వాగ్దానం తీసుకున్నారు. ఇంతకి ఆ సందేశం ఏమిటి?. "ఓనా సోదరుడా! ముసల్మానులకు నా సలాంలు తెలుపుము. మహా ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మన కొరకు దేవుని యొక్క గొప్ప న్యాసము. మేము మా ప్రాణాలను అర్పించి ఆ న్యాసమును కాపాడుతు వచ్చాము. ఇక మేము వెళ్ళుచున్నాము, ఈ న్యాసమును కాపాడే బాధ్యత మీకే అప్పగిస్తున్నాము. ఈ న్యాసమును కాపాడుటలో మీరు పొరపాటున కూడ నిర్లక్ష్యం వహించకూడదు అని మా బంధువు మిత్రులకు తెలియజేయుము." ఇదే ఆ సందేశం.

(తఫ్సీరే కబీర్, సంపుటి 7, పుట 338).

హిజ్రి 9వ సంవత్సరములో జకాత్ విధిగావించ బడినప్పుడు, జకాత్ మరియు ధానధర్మముల సేకరణ కొరకు అరబ్‌లోని ఇతర రాష్ట్రాలకు మహా ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధాన సేకరులను పంపారు. ఈ క్రమంలో హ్రజత్ ఉబై రజిను బనూ బిల్లి, బనూ అజ్‌హర్, బనూ సఅద్ తెగల వారి నుండి ధానధర్మముల సేకరుడిగా నియమించారు. ఒకరోజు హ్రజత్ ఉబై రజి ఒక గ్రామానికి వెళ్ళారు. ఆ సమయంలో ఒక వ్యక్తి, తన వద్ద ఉన్నటు వంటి జీవరాసులన్నింటిని వారి ముందుకు తీసుకవచ్చి, ఇందులో మీకు నచ్చిన ఒక జీవాన్ని జకాత్‌గా మా నుండి సేకరించండి అని విన్నవించుకున్నాడు. హ్రజత్ ఉబై రజి వాటిలో రెండు సంవత్సరాల వయస్సు గల ఒంటెను జకాత్‌గా ఎంచుకున్నారు. దానిని చూసి ఆ యజమాని దీని వలన మీకు ఏం ప్రయోజనం చేకూరుతుంది?. ఇది మీకు పాలు ఇవ్వదు, ప్రయాణం చేయడానికి ఉపయోగపడదు, ఒకవేళ మీకు నచ్చినచో బలిష్టమైన ఈ ఒంటెను స్వీకరించండి అని మరొక ఒంటెను చూపారు. అందుకు హ్రజత్ ఉబై రజి అలా ఎన్నడు స్వీకరించబడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానికి భిన్నముగా నేను నడుచుకోలేను, ఒకవేళ మీరు కోరుకున్నచో మీరు నాతో పాటు మదీనాకు రండి, మదీనా చాలా దూరంలో ఏమి లేదు కదా!, అక్కడికి చేరుకున్న తరువాత మహా ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు స్వీకరించబడుతుందని సమాధానం ఇచ్చారు. అందుకు ఆ యజమాని వారి సలహాను అంగీకరిస్తూ, వారితో ఆ ఒంటెను తీసుకొని మదీనాకు చేరుకున్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు జరిగిన విషయాన్ని తెలియజేయగా, ఒకవేళ నీవు నీ ఇష్టానుసారంగా ఈ పెద్ద ఒంటెను ఇవ్వదలచుకున్నచో ఇవ్వండి. దానిని మేము స్వీకరిస్తాము. అందుకు అల్లాహ్ తాలా మీకు ప్రతిఫలమును ఇచ్చును అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేశారు. అప్పుడు ఆ యజమాని ఆ ఒంటెను మహా ప్రవక్త సల్లలల్లాహు అలైహి వసల్లంకు అప్పగించి తిరిగి వెళ్ళిపోయాడు.

హ్రజత్ అబూబకర్ రజి కాలంలో ఖుర్‌ఆన్ మజీద్‌ను అనేక ప్రతులుగా లిఖించు కార్యక్రమమును చేపట్టారు. ఆ కార్యక్రమానికి హ్రజత్ ఉబై బిన్ కఅబ్ రజిను పర్యవేక్షకుడిగా నియమించారు. వారు ఖుర్‌ఆన్ సూక్తులను చదువుతూ ఉండగా, అనుచరులు వాటిని వ్రాస్తుండేవారు. ఈ కమిటి సభ్యులకు కూడ అవగాహన ఉన్నందున వారు కొన్ని కొన్ని సూక్తులను క్రమబద్ధీకరించు విషయంలో చర్చలు జరిపేవారు. ఈ క్రమంలోనే వారు తౌబహ్ అధ్యాయము లోని సుమ్మన్‌సరఫూ సరఫల్లాహు ఖులుబహుం బిఅన్నహుం ఖౌమున్ ల్లాయఫ్‌కూన్ అను సూక్తిని వ్రాస్తున్నప్పుడు కొందరు అనుచరులు ఈ సూక్తి ఈ అధ్యాయం చివరిలో అవతరించినది అని వాదించగా, హ్రజత్ ఉబై బిన్ కఅబ్ రజి కాదు కాదు, ఈ సూక్తి తరువాత కూడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు రెండు సూక్తులను నేర్పించారు, కావున ఇది చివరి సూక్తి కాదు చివరిలో మరో రెండు సూక్తులు గలవు అని సమాధానమిచ్చారు.

(సీరస్సహాబ, సంపుటి 3, పుట 142, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

హ్రజత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్‌లో వందలాది ఉపయోగకర విషయములను చేర్చారు. వాటిలో ఒకటి మజ్లిసె శూరా అనగా సలహా సేకరణ సమితి. ఇస్లాంలో మజ్లిసె శూరా హ్రజత్ ఉమర్ రజి కాలములో స్థాపించబడెను. అన్సార్, ముహాజిర్లతో కూడిన గొప్ప గొప్ప అనుచరులను ఇందులో నియమించబడ్డారు. వీరిలో ఖ్రజ్ తెగ నుండి హ్రజత్ ఉబై బిన్ కాబ్ రజి కూడ సభ్యులుగా కొనసాగారు. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 142, 143 మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

జాబిర్ లేదా జుబైర్ నామము గల ఒకరు ఇట్లు ఉల్లేఖించారు. హ్రజత్ ఉమర్ రజి ఖిలాఫత్ హయాంలో ఏదో ఒక పని కొరకు నేను వారి వద్దకు హాజరైనాను. హ్రజత్ ఉమర్ రజి ప్రక్కన తెల్లని వెంట్రుకలు, తెల్లని దుస్తులు ధరించి వున్న ఒక వ్యక్తి నిలబడి వుండెను. అతడిట్లు తెలిపెను. ఈ ప్రపంచములో మనము మన గమ్యము వరకు చేరుటకు గల సాధనములు, ప్రళయ దినము కొరకు సిద్ధముగా వున్నవి. వీటిలోనే మనకు పరలోకములో లభించే కర్మలు వున్నవి. జాబిర్ రజి ఇట్లు తెలిపిరి. ఓ అమీరుల్ ముమినీన్! వీరెవరు? అని ప్రశ్నించగా, హ్రజత్ ఉమర్ రజి వీరు ముస్లిముల నాయకుడు ఉబై బిన్ కాబ్ రజి అని సమాధానమిచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 378-379, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్దె ఖారి ఇట్లు ఉల్లేఖించారు. నేను రమజాన్ మా సపులోని ఒక రాత్రి హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో కలిసి మస్‌జిద్ వైపునకు బయలు దేరాను. అక్కడ చూడగా ప్రజలు విడివిడి సమూహములలో నిలబడి వున్నారు. కొందరు ఒంటరిగా నమాజు చదువుతున్నారు, మరికొందరు గుంపులుగా ఒకరి వెనుక మరొకరు నమాజు చదువుతున్నారు. అప్పుడు హ్రజత్ ఉమర్ రజి " వీరందరిని ఒకే ఇమామ్ వెనుక నిలబెట్టినచో బాగుండునని నేను ఆలోచిస్తున్నానని" అని అన్నారు. అనంతరం వారు దృఢ సంకల్పము చేసుకొని హ్రజత్ ఉబై బిన్ కాబ్ రజి ఇమామత్‌లో వారిని వరసులలో నిలబెట్టారు. (సహి బుఖారి, కితాబు స్వలాత్ తరావీహ్, బాబ్ ఫజల్ మన్ ఖామా రమజాన్, హదీస్ సంఖ్య 2010, ముతర్జిం సంపుటి 3, పుట 680-681, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా). అనగా అప్పుడు రాత్రి వారు నవాఫిల్ చదువుదురు.

హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అధికంగా హదీసులు విన్న అనుచరులలో హ్రజత్ ఉబై రజి ఒకరు. అందుకే చాలా మంది అనుచరులు హదీస్ పాఠములో వారి శిష్యరికం స్వీకరించేవారు. వారి శిష్యులలో అధికులు అనుచరులే ఉండేవారు. అనుచరులు సైతం వారి నుండి హదీసులు వినేవారు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి, హ్రజత్ అబూ అయ్యూబ్ రజిఅన్సారి, హ్రజత్ ఉబాదహ్ బిన్ సామిత్ రజి, హ్రజత్ అబూ హుర్రైరహ్ రజి, హ్రజత్ అబూ మూసా అష్‌అరీ రజి, హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి, హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి, హ్రజత్ సహల్ బిన్ సాద్‌రజి, హ్రజత్ జుల్మాన్ బిన్ సరద్ రజి వంటి వారందరు హ్రజత్ ఉబై రజితో హదీసు విద్య నేర్చుకున్నారు. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 153, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

హ్రజత్ ఖైస్ బిన్ ఉబాదహ్ రజి మదీనాలో అనుచరులతో భేటి అగుటకు వచ్చారు. హ్రజత్ ఉబై బిన్ కాబ్ రజి కంటే గొప్ప వారిని నేనెవ్వరిని

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

పొందలేదని వారు తెలిపిరి. నమాజ్ సమయమున ప్రజలు గుమికూడుతున్నారు. హ్జ్రత్ ఉమర్ రజి కూడ అక్కడే ఉన్నారు. ఏదో ఒక విషయము బోధించవలసిన అవసరం ఉండెను. నమాజ్ ముగిసిన తర్వాత హ్జ్రత్ ఉబై నిలబడి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసు ప్రజలకు వినిపించ సాగారు. ప్రజలలో ఏర్పడిన ఉత్సాహము, ఆసక్తి వలన ప్రజలు నిశ్శబ్దంగా వింటున్నారు. హ్జ్రత్ ఉబై రజి ఈ వైభవము చూసి హ్జ్రత్ ఖైస్ రజి చాలా ప్రభావితులైనారు. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 154, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

హ్జ్రత్ ఉమర్ రజి వద్దకు ఒక మహిళ వచ్చి నా భర్త చనిపోయాడు, నేను గర్భవతిని, పవిత్ర ఖుర్ఆన్ అనుసారము మేరకు హ్జ్రత్ ఉమర్ రజి దైనందిన సమస్యలకు పరిష్కారము కూడ చూపేవారు. కావున ఆ మహిళ వచ్చి నా భర్త మృతి చెందాడు. అతడు చనిపోయినప్పుడు నేను గర్భముతో వుండగా ఇప్పుడు ప్రసవించాను. కాని ఇద్దత్ అనగా భర్త చనిపోయినప్పుడు భార్య శోకించే నాలుగు నెలల పది రోజుల వ్యవధి మిగిలే వుంది. కాని నేను ఆ వ్యవధి కంటే ముందే ప్రసవించాను. కావునా ఈ ప్రసవం సరిపోతుందా? లేక ఇంకా ఆ ఇద్దత్ కాలమును పూర్తి చేయాలా? ఈ విషయంలో మీరు ఏమి తీర్పునిస్తున్నారు అని అడిగారు. అందుకు నిర్ణీత వ్యవధిని పూర్తి చేయమని హ్జ్రత్ ఉమర్ రజి సూచించిరి. అనగా ఒక వితంతువు కొరకు నిర్ణయించబడిన వ్యవధి మొత్తం పూర్తి కానంత వరకు ఎదురుచూడుము అని సమాధానం ఇచ్చారు. ఆ మహిళ హ్జ్రత్ ఉమర్ రజి దగ్గరి నుండి హ్జ్రత్ ఉబై రజి వద్దకు వచ్చి వారిని కూడ ఈ విషయమును గూర్చి అడిగింది. హ్జ్రత్ ఉమర్ రజితో కూడ సమస్యను అడిగిన విషయము ఆమె వారికి చెప్పింది. అనగా హ్జ్రత్ ఉమర్ రజి చెప్పిన తీర్పును హ్జ్రత్ ఉబై రజికు తెలిపింది. అందుకు ఇప్పుడు నీవు వివాహమునకు అర్హురాలివని హ్జ్రత్ ఉబై రజి చెప్పినట్లు వెళ్ళి హ్జ్రత్ ఉమర్ రజికు చెప్పమని హ్జ్రత్ ఉబై రజి ఆ మహిళకు సూచించారు. ఒకవేళ హ్జ్రత్ ఉమర్ రజి నా గురించి అడిగినచో నేను ఇక్కడే కూర్చొని వున్నాను, వచ్చి నన్ను పిలుచుకొని పొమ్ము అని కూడ సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ మహిళ మరల హ్జ్రత్ ఉమర్ రజి వద్దకు వెళ్ళి హ్జ్రత్ ఉబై రజి సమాధానంను వినిపించగా, హ్జ్రత్ ఉబై రజిను పిలుచుకొని రమ్మని హ్జ్రత్ ఉమర్ రజి ఆ మహిళను ఆదేశించారు. ఫలితముగా హ్జ్రత్ ఉబై రజి హ్జ్రత్ ఉమర్ రజి వద్దకు చేరుకోగా మీరీ విషయము ఎక్కడి నుండి సేకరించారని హ్జ్రత్ ఉమర్ రజి వారిని అడిగారు. అందుకు హ్జ్రత్ ఉబై రజి నేను పవిత్ర ఖుర్ఆన్ నుండి సేకరించానని చెప్పి ఈ సూక్తి చదివి వినిపించారు. وَأُولَاتُ الْأَحْمَالِ أَجَلُهُنَّ أَنْ يَضَعْنَ حَمْلَهُنَّ అనగా గర్భముతో వున్న వారి నిర్ణీత గడువు వారి ప్రసవం. కావున వితంతువుగా మారిన స్త్రీకి కూడ ఇదే సూక్తి వర్తించునని, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంను గురించి ఒక హదీసు తెల్పుచుండగా నేను విన్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ్జ్రత్ ఉమర్ రజి వీరు అనగా హ్జ్రత్ ఉబై రజి చెప్పినది నిజమే. కావున వీరు చెప్పిన విధముగానే పాటించు కొమ్మని హ్జ్రత్ ఉమర్ రజి ఆ మహిళను ఆదేశించారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హ్జ్రత్ అబ్బాస్ రజి గృహము మస్జిద్ నబ్వీకి అనుకొని వుండెను. మస్జిద్‌ను విశాలము చేయాలని హ్జ్రత్ ఉమర్ రజి భావించారు. మీరు మీ గృహమును విక్రయించినచో దానిని నేను మస్జిద్‌లో కలుపుతానని హ్జ్రత్ ఉమర్ రజి సూచించారు. అలా జరగదని హ్జ్రత్ అబ్బాస్ రజి బదులిచ్చారు. సరే మీరు కానుకగా ఇవ్వండని హ్జ్రత్ ఉమర్ రజి కోరారు. అబ్బాస్ రజి అలా చేయుటకు కూడ ఒప్పుకోలేదు. వారు తమ ఇష్టానుసారము నడుచుకొనేవారు. అటులైనచో మీరే స్వయముగా మీ తరపున మస్జిద్‌ను విశాలము చేయండని హ్జ్రత్ ఉమర్ రజి సూచించారు. మీరు తమ గృహమును ఇందులో చేర్చి మస్జిద్‌ను విశాలము చేసినచో ముస్లిం సమాజమునకు చాలా సౌకర్యము కలుగునని సలహా ఇచ్చారు. అందుకు అది కూడ ఒక రోజు తప్పక జరగునని హ్జ్రత్ అబ్బాస్ రజి సమాధానమిచ్చారు. అనగా ఈ విషయమును సైతం ఒప్పుకోలేదు. ఈ మూడు విషయములలో ఏదేని ఒక దానిని మీరు ఒప్పుకోవలసి ఉంటుందని హ్జ్రత్ ఉమర్ రజి తెలిపారు. అందుకు హ్జ్రత్ అబ్బాస్ రజి వాటిలో నేను ఏ ఒక్కదానిని వినను అని మొండికేసారు. తుదకు ఇద్దరు హ్జ్రత్ ఉబై బిన్ కాబ్ రజిను తమ న్యాయమూర్తిగా నిర్ణయించుకున్నారు. న్యాయమూర్తి వరకు ఈ విషయము చేరినది. వారి అంగీకారము లేనిదే వారి వస్తువు తీసుకునే అధికారము మీకెక్కడిదని హ్జ్రత్ ఉబై రజి హ్జ్రత్ ఉమర్ రజిను అడిగారు. మీరిలా తీసుకోలేరని హ్జ్రత్ ఉబై రజి సమాధానమిచ్చారు. దీని గురించి మీరు పవిత్ర ఖుర్ఆన్ నుండి తీర్పు వెలువడించారా లేదా హదీస్ నుండా అని హ్జ్రత్ ఉమర్ రజి ప్రశ్నించారు. హదీస్ నుండి అని హ్జ్రత్ ఉబై రజి బదులిచ్చారు. అదిట్లు గలదు. హ్జ్రత్ సులేమాన్ అ బైతుల్ ముఖద్దస్ భవనము నిర్మించినప్పుడు దాని ఒక గోడ మరొకరి భూమిలో నిర్మించగా, అది పడి పోయింది. అందుకు అతని అనుమతి తీసుకొని నిర్మించమని హ్జ్రత్ సులేమాన్‌కు దైవవాణి అందినది. ఈ విషయము విని హ్జ్రత్ ఉమర్ రజి మౌనముగా ఉండిపోయారు. ఏది ఏమైనప్పటికి ఖిలాఫత్ పట్ల వినయము, విశ్వసనీయత హ్జ్రత్ అబ్బాస్ రజిలో గలదు. బైఅత్ చేసినందున అది వారి మనస్సును జయించెను. ఒకసారి నిరాకరించి యుండిరి. కాని పుణ్యము, నిష్టాపరత వుండెను. ధర్మము పట్ల పౌరుషము వుండెను. ఖిలాఫత్ గౌరవ ముండెను. అది బహిర్గతమయ్యెను. సరే అని హ్జ్రత్ ఉమర్ రజి మౌనము దాల్చినప్పుడు వారు హ్జ్రత్ ఉమర్ రజితో ఇట్లనిరి. సరే నేను నా గృహమును మస్జిద్‌లో కలుపుతున్నాను. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 153, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

హజ్జె తమత్తు నుండి ప్రజలను నిలిపివేయాలని ఒకసారి హ్జ్రత్ ఉమర్ రజి భావించారు. మూడు రకాల హజ్‌లు వుంటాయి. కొందరు నవయువకులకు బహుశా తెలియదు కావచ్చును. ఒకటి హజె తమత్తు. ఉమ్రహ్ ఇహ్‌రామ్ ధరించి మక్కా చేరుకుంటారు. మొదట ఉమ్రహ్ చేస్తారు. అనంతరం ఇహ్‌రామ్ విడిచి వేస్తారు. మరల ఎనిమిది జిల్ హజ్జహ్ తేదీన క్రొత్తగా ఇహ్‌రామ్ ధరించి మరల హజ్ చేస్తారు. దీనిని హజె తమత్తు అంటారు. రెండవది సాధారణంగా చేసే దానిని హజె ముఫ్రద్ అంటారు. మూడవది హజె ఖిరాన్. ఒకే ఇహ్‌రామ్ ధరించి ఉమ్రహ్, హజ్ రెండు చేస్తారు. విషయమేమనగా హ్జ్రత్ ఉమర్ హజె తమత్తును నిలిపివేసారు. దీనిని నిలిపి వేసే ఎలాంటి అధికారము మీకు లేదని హ్జ్రత్ ఉబై రజి హ్జ్రత్ ఉమర్‌కు తెలిపారు. వారి సూచన మేరకు ఇది మంచిది కాదని భావించి హ్జ్రత్ ఉమర్ రి హజె తమత్తును నిలిపి వేయలేదు. అదే విధముగా హీరా కూఫ నుండి మూడు మైళ్ళ దూరాన వున్నటువంటి నజఫ్ ప్రాంతములో హీరా నగరపు చొక్కాలను ధరించకుండా నిషేధించాలని ఒకసారి హ్జ్రత్ ఉమర్ రజి సంకల్పించారు. ఎందుకనగా ఆ రంగులో మూత్రము కలుస్తుదని వినికిడి. లేదా ఆ రంగు రావడానికి ఏదో ఒక పశువు మూత్రము కలుపుతారు. ఇలా చేయడానికి మీకు అధికారము లేదని హ్జ్రత్ ఉబై రజి హ్జ్రత్ ఉమర్ రజికు తెలిపారు. ఎందుకనగా స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రంగు వస్త్రములను ధరించారు. హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో మేము కూడ ధరించాము. ఎన్నడు విమర్శ ఎదురు కాలేదు. ఇది విని హ్జ్రత్ ఉమర్ రజి మౌనము పాటించిరి. సరే మీరు చెప్పేది సబబే అని బదులిచ్చిరి. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 156, మక్తబ దారుల్ ఇషాఅత్, ఉర్దు బాజార్ కరాచి,) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 328)(ఫిఖ్‌హ్ అహ్మదియ్య సంపుటి 1, పుట 335–.336)

హ్జ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ హయాంలో ఒకసారి హ్జ్రత్ ఉమర్ రజి, హ్జ్రత్ ఉబై రజి మధ్య ఒక తోట విషయములో విభేదము తలెత్తినది. హ్జ్రత్ ఉబై రజి రోధిస్తు మీ కాలములో ఇలా జరుగుతుందని అన్నారు. నాకలాంటి ఉద్దేశము లేదని హ్జ్రత్ ఉమర్ రజి తెలిపిరి. మీకిష్టమున్నటు వంటి ముస్లింతో మీరు తీర్మానము చేయించుకోవచ్చునని అన్నారు. నాకు మీకు మధ్య విభేదమున్నది. కాని నేను ఆదేశమివ్వడం లేదు. మీరు తీర్పు చేయించుకోండి. నా అభిప్రాయము సరైనదని నేను భావిస్తున్నాను అని అన్నారు. జైద్ బిన్ సాబిత్ రజిపేరు సూచించి వారితో తీర్పు కోరుదామని ఉబై రజి తెల్పినారు. హ్జ్రత్ ఉమర్ రజి అందుకు ఒప్పుకున్నారు. హ్జ్రత్

జైద్ రజి సమక్షమున వాజ్యము ప్రవేశపెట్టబడెను. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం ఖలీఫా అయినను హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి సమక్షమున ఒక ముద్దాయిగా హాజరైనారు. ఉబై రజిదావాను హజ్రత్ ఉమర్ రజి నిరాకరించ సాగిరి. మీరు మరచిపోతున్నారు, కొంచెం ఆలోచించండి మీకు గుర్తుకు వచ్చునని హజ్రత్ ఉమర్ రజి గుర్తు చేస్తున్నారు. హజ్రత్ ఉబై రజి కొంచెం సేపు ఆలోచించిన తర్వాత నాకు ఏమియును గుర్తుకు రావడం లేదని హజ్రత్ ఉబై రజి బదులిచ్చారు. ఈ విధముగా జరిగెనని స్వయంగా హజ్రత్ ఉమర్ రజి అసలు సంఘటన విషయములను వివరించారు. మీరు అడుగుతున్న లేదా మీరు దావా చేస్తున్న దానికి ఏదైనా సాక్ష్యమున్నదా అని హజ్రత్ ఉబై రజిను హజ్రత్ జైద్ రజి ప్రశ్నించగా, ఎలాంటి సాక్ష్యము, రుజువు లేదని హజ్రత్ ఉబై రజి బదులిచ్చారు. అటులైనచో అనగా ఎలాంటి సాక్ష్యము లేనందున మీరు అమీరుల్ ముమినీన్‌తో ప్రమాణము చేయించకండి అని కోరినారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నాతో ప్రమాణం చేయించిన నేను వెనుకడుగు వేయను, ప్రమాణం చేయించాలా? లేదా ? అనేది మీ నిర్ణయం అని బదులిచ్చారు. అలా మొత్తానికి తరువాత కాలంలో ఆ వాజ్యమునకు తీర్పు వెలువడెను. (సీరస్సహాబ, సంపుటి 3, పుట 145-146, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్, కరాచి).

పవిత్ర ఖుర్ఆన్‌ను సమకూర్చుటకు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి ఖురైష్ మరియు అన్సార్‌లోని 12 మందిని నియమించారు. వారిలో హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి కూడ ఉన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 381, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

హజ్రత్ ఉస్మాన్ రజి కాలములో పవిత్ర ఖుర్ఆన్ పఠన విషయములో దేశమంతటా విభేదము తలెత్తినది. కావున వారు ఈ విభేదమును దూరము చేయాలనుకున్నారు. స్వయంగా పాఠకులను పిలిపించుకొని ప్రతి ఒక్కరితో విడి విడిగా వినసాగారు. హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్‌రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి అందరి పద్ధతిలో తేడా కనిపించెను. దీనిని గమనించి నేను ముస్లిములందరిని ఒకే పద్ధతిన చేర్చాలని భావిస్తున్నానని హజ్రత్ ఉస్మాన్ తెలిపారు. ఖురైష్, అన్సార్‌లో పన్నెండు మంది ఖుర్ఆన్ పఠనములో నిపుణులున్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి వీరికి ఈ ముఖ్యమైన పనిని అప్పగించారు. ఈ సమితికి అధ్యక్షునిగా హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజిను నియమించారు. వారు అనగా హజ్రత్ ఉబై రజి పవిత్ర ఖుర్ఆన్ పదములు పలుకు చుండగా, హజ్రత్ జైద్ రజి వ్రాసేవారు. ప్రస్తుతం అనగా నేడు ఉన్నటువంటి పవిత్ర ఖుర్ఆన్ ముద్రణలన్నియు హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి పఠనము ప్రకారమే లిఖించబడినవి.

(సీరస్సహాబ, సంపుటి 3, పుట 143, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి).

ఉత్తా బిన్ జమ్రహ్ ఇట్లన్నారు. నేను ఉబై బిన్ కాబ్ రజి తో ఇట్లన్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైన మీకు ఏమైనది. ఏమైనా సంఘటనలు మాకు మీరు చెప్పాలని, మీరు మాకు ఏదైనా ఉపదేశము బోధించాలని, మీరు మాకు ఏమైనా నేర్పించాలని మేము సుదూర ప్రాంతము నుండి వస్తుంటాము. కాని మీరు మమ్మలను పట్టించుకోరు. ఒక రకంగా మీ దృష్టిలో మాకు ఎలాంటి ప్రాధాన్యత లేదు అనిపిస్తుంది అన్నారు. బదులుగా ఉబై బిన్ కాబ్ రజి ఇట్లు సమాధానమిచ్చారు. అల్లాహ్ ప్రమాణముగా! రాబోవు శుక్రవారము వరకు నేను బ్రతికి ఉన్నచో నేనొక విషయము తెలుపుతాను. అనంతరం దాని వలన మీరు నన్ను బ్రతికనిచ్చినా లేదా హత్య చేసినా పర్లేదు. శుక్రవారము రాగానే నేను మదీనా చేరుకొని చూడగా ప్రజలు వీధులలో తండోప తండాలుగా తిరుగుతున్నారు. వీరికేమైనదని నేను ఒక వ్యక్తిని అడుగగా, నువ్వు ఈ నగర వాసివి కాదా ? అని అతడు నన్ను అడిగెను. కాదని నేను బదులిచ్చితిని. నేడు ముస్లిముల నాయకుడు ఉబై బిన్ కాబ్ రజి మృతి చెందారని అతడు తెలిపెను. అనంతరం నేనిట్లంటిని. అల్లాహ్ ప్రమాణముగా! ఉబై బిన్ కాబ్ రజి పరిస్థితిని దాచిపెట్టినట్లు అల్లాహ్ తఆలా ఒకరి పరిస్థితిని ఇట్లు దాచి పెట్టిన దినమును నేనెన్నడు చూడలేదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 380, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

ఎందుకనగా నేనొక విషయము తెలుపుతాను అనంతరం మీరు నాతో ఎలా వ్యవహరిస్తారో తెలియదని వారు చెప్పినారు. కథకుని కథనము ప్రకారము ఆ విషయము చెప్పకుండా అల్లాహ్ తఆలా వారిని రక్షించెను. హజ్రత్ ఉబై ఈ విషయమును మనస్ఫూర్తిగా చెప్పాలని కోరలేదు. ఆ వాక్యమునకు నిజమైన భావము ఏమిటో అల్లాహ్‌కే తెలుసు. సారాంశమేమనగా ఈ వాక్యమును విని ఆ వ్యక్తి ఇట్లు అభిప్రాయపడెను. హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి విషయమును దాచిపెట్టిన ఈ రోజు లాంటి మరే రోజును నేను చూడ లేదు.

నేను ఎనిమిది రాత్రులలో పవిత్ర ఖుర్ఆన్ మొత్తం ఒకసారి చదువుతానని హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి తెలిపారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 379, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017).

హజ్రత్ ఉబై రజికు ప్రవక్తతో ప్రేమ ఎంతగా వుండెననగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మస్‌జిద్ నబ్వీలో స్థంబాలలోని ఒక ఖర్జూరపు స్థంబమునకు ఆనుకొని నిలబడి ఖుత్బా ప్రసంగించేవారు. అనంతరం వారి కొరకు వేదిక స్థిము చేయబడెను. వారు దానిపై ఆసీనులై ఖుత్బా ఇవ్వడం మొదలు పెట్టారు. అప్పుడు ఈ స్థంబము నుండి ఏడ్చిన శబ్దం వచ్చెను. దానిని మస్‌జిద్‌లో వున్న వారందరు విన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్థంబము వద్దకు వచ్చి దానిపై తమ హస్తము పెట్టిరి. అనంతరం దానిని తన యదతో హత్తుకొనిరి. అప్పుడది చిన్న బాలున్ని సముదాయించి నప్పుడు ఏడ్చే విధంగా అది రోధించెను. తుదకు అది శాంతించి ఏడ్వడం ఆపెను. తర్వాత మస్‌జిద్‌ను కూల్చి, దానిలో మార్పులు చేసినప్పుడు హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి ఆ స్థంబమును తీసుకున్నారు. దానికి ఆనుకొని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుత్బా ఇచ్చేవారైనందున వారు ఆ స్థంబమును తీసుకున్నారు. దానిని తమ ఇంటికి తీసుకెళ్ళారు. తుదకు అది చెదలు వలన పిండి వలే అయిపోయినది. అయినా కూడ వారు దానిపై ఉన్న ఆ అభిమానము వలన తమ వద్దనే వుంచుకున్నారు. ఇది ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ కథనము. ఇందులో కొంత భాగము బుఖారిలో కూడ గలదు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, ముసన్నిద్ అల్ మక్సరైన్ మిన్ సహాబతు, ముసన్నిద్ జాబిర్ బిన్ అబ్దుల్లామ్ హదీస్ సంఖ్య 14075)(సహి బుఖారి, కితాబుల్ బుయూఉ, బాబుల్ నజ్జార్, హదీస్ 2095)( సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ అఖామతు స్సల్వాత్ వ సున్నత్ ఫిహీ బాబ్ మా జాఅ ఫి బదఅ షానిల్ మెంబరి హదీస్ 1414)(సీరస్సహాబ సంపుటి 3, పుట 158, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్, కరాచి).

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ఆరుగురు ఖాజీలుండేవారు. హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి, హజ్రత్ అబూ మూసా అష్అరీ రజి, హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫ తుస్సహాబ, సంపుటి 1, పుట 170, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016).

సమ్రహ్ బిన్ జుంజుబ్ చాలా గొప్ప స్థాయి అనుచరులు. వారు నమాజ్‌లో తక్బీర్ పలికిన తర్వాత అధ్యాయము పఠించడానికి ముందు కొంచెం సేపు ఆగిపోయే వారు. అనగా అల్లాహు అక్బర్ పలికిన తర్వాత చాలా సమయము వరకు మౌనముగా వుండేవారు. అనంతరం ఫాతిహా అధ్యాయము పఠించేవారు. ప్రజలు వారిపై విమర్శలు సంధించారు. ఈ విషయము గురించి వాస్తవము తెలుపవలెనని వారు హజ్రత్ ఉబై రజికి వ్రాసారు. హజ్రత్ ఉబై రజి చాలా సంక్షిప్తంగా సమాధానము ఇచ్చారు. వీరు పాటిస్తున్న పద్ధతి శాసనము కనుగుణంగా వున్నది. ఇలా ఆగిపోవడంలో ఎలాంటి అభ్యంతరము లేదు. ఇది శాసనము ప్రకారము సమంజసమే. విమర్శకులు తప్పుగా విమర్శిస్తున్నారు.

(సీరస్సహాబ, సంపుటి 3, పుట 154, మక్తబ దారుల్ ఇషాఅత్, ఉర్దు బాజార్, కరాచి)

జైద్ బిన్ ఘజ్ఆన్ రజి, సులేమాన్ బిన్ రబీ రజిఅతో కలిసి ఒక యుద్ధములో హజ్రత్ సువైద్ బిన్ ఘఫ్లా పాల్గొన్నారు. ఉజైబ్ నామము గల ఒక ప్రదేశములో ఒక కొరడా పడి వుండెను. ఉజైబ్ అను ప్రదేశము బనూతమీమ్ వారి ఒక లోయ. ఖాద్సియహ్, ముఘీసహ్‌కు మధ్యన వున్న ఒక ప్రాంతము. ఇది ఖాద్సియహ్ నుండి నాలుగు మైళ్ళ దూరాన వున్నది. అక్కడ వున్నటువంటి కొరడాను సువైద్ తీసుకున్నారు. ఇదొక ముస్లింది కావచ్చును. కావున దానిని పడవేయమని సహచరులు సూచించారు. దీనిని పడవేయను. ఎందుకనగా అక్కడే పడి వున్నచో ఎలుగు బంట్లు దీనిని తింటాయి. వాటికి ఆహారముగా మారును. కావున దానిని నేను ఉపయోగించుట మంచిది కాదా! అని సమాధానం ఇచ్చారు. అనంతరం కొన్ని రోజుల తర్వాత సువైద్ హజ్ కొరకు బయలు దేరినారు. మార్గ మధ్యలో మదీనా వస్తున్నందున హజ్రత్ ఉబై రజి వద్దకు వెళ్ళి వారికి కొరడా సంఘటన తెలిపారు. అందుకు వారు రజి ఇటువంటి సంఘటన నాకు కూడ ఎదురైనది. అప్పుడు నాకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో వంద దీనార్లు దొరికినాయి. అది కొరడా అయినను వంద దీనార్లు అయినను వాటికి ఒక విధానం వర్తించును. అవి న్యాసములే. అప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విషయమును వినండి. హజ్రత్ ఉబై ఇట్లు తెలిపిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఆదేశించారు. ఒక సంవత్సరం వరకు ప్రజలకు తెలుపండి, ప్రకటించండి. ఒక సంవత్సరము గడిచిన తర్వాత డబ్బుల సంఖ్య, గుర్తులు గుర్తుంచుకోవలెను. అనంతరం మరొక సంవత్సరము వరకు నిరీక్షించండి. గుర్తులను చెప్పి ఎవరైనా అడిగినచో అతనికి అప్పగించండి. లేనిచో అది మీకు చెందును.

(సీరస్సహాబ, సంపుటి 3, పుట 156, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్, కరాచి)(ఫ్రాంగ్ సీరత్, పుట 197).

అనగా మొత్తం రెండు సంవత్సరములు అగుచున్నవి. ఒక వస్తువు లభించినప్పుడు ఒక సంవత్సరము వరకు ప్రకటన చేయవలెను. ఒక సంవత్సరము వరకు గుర్తులు గుర్తుంచుకోవలెను. ఎవరైనా అడిగినచో అతనికి ఇచ్చి వేయవలెను. ఒక వ్యక్తి మస్జిద్‌లో తను పోగొట్టుకున్న వస్తువు గురించి అల్లరి చేస్తుండెను. అనగా నా ఫలానా వస్తువు పోయినదని ప్రకటిస్తుండెను. హజ్రత్ ఉబై చూసి కోపగించుకొనిరి. నేను ఏదో అశ్లీల మాటలు మస్జిద్‌లో మాట్లాడలేదని ఆ వ్యక్తి బదులిచ్చెను. వారిట్లు బదులిచ్చిరి. సరే. ఏదో పోగొట్టుకున్న వస్తువు గురించి ఇక్కడ ప్రకటన చేయుట కూడ మస్జిద్ నియమములకు విరుద్ధం.

(సీరస్సహాబ, సంపుటి 3, పుట 157, మక్తబ దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్, కరాచి)

హజ్రత్ ఉబై రజిమృతి చెందిన సంవత్సరం గురించి వివిధ కథనములు గలవు. ఒక కథనము ప్రకారము హజ్రత్ ఉబై రజి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ హయాంలో హిజ్రి 22వ సం॥లో మృతి చెందారు. మరో కథనము ప్రకారము హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ హయాంలో హిజ్రి 30వ సం॥లో మృతి చెందారు. ఇదే సరియైనది. ఎందుకనగా హజ్రత్ ఉస్మాన్ రజి పవిత్ర ఖుర్ఆన్ ప్రోగు చేయు పనిని హజ్రత్ ఉబై రజికి అప్పగించారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 381, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017) (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ, సంపుటి 1, పుట 35-36, మక్తబ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2001).

హజ్రత్ ఉబై రజి కు తుఫైల్ మరియు ముహమ్మద్ అనే ఇద్దరు కుమారులున్నారు. ఈ పిల్లల తల్లి పేరు తుఫైల్ బిన్తె తుఫైల్. దౌస్ తెగకు చెందిన వారు. హజ్రత్ ఉబై రజికు ఉమ్మె అమర్ అనే పేరు గల ఒక కుమార్తె కూడ గలదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 378, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017)

ఇక్కడ వీరి జీవిత విషయములు ముగిసినవి.

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేలుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉండుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 66, ముద్రణ 2003).**

ఒక హదీస్‌లో ఇలా ఒక ఉల్లేఖనం గలదు. ప్రళయ దినమున అల్లాహ్ తాలా తన కొందరు దాసులతో " మీరు చాలా గౌరవప్రదనీయులు, మీ పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకనగా నేను చాలా ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించావు, నేను నగ్నంగా ఉండగా, నాకు నీవు దుస్తువులు ఇచ్చావు. నేను దప్పికతో ఉండగా, నాకు నీవు దాహం తీర్చావు . నేను అనారోగ్యముతో ఉండగా నన్ను పరామర్శించావు" అని హర్షం వ్యక్తం చేయగా, ఆ దాసుడు ఓ అల్లాహ్ ! నీవు చాలా పవిత్రుడవు. నీవు ఆయా పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు?, మేము నీకు ఎలా సపరిచర్యలు చేశాము అని విన్నవించుకోగా, అప్పుడు అల్లాహ్ తాలా ఇట్లనును: నా ఫలాన దాసుడు ఆయా స్థితులలో ఉండగా నీవు వారి పట్ల ఈ విధముగా వ్యవహరించావు. కావున ఆ వ్యవహారము నాతో వ్యవహరించినట్లు అవుతుంది. ఆ తరవాత మరొక సమాజం వచ్చును. వారితో అల్లాహ్‌తాలా ఈ విధముగా అనును. మీరు నాపట్ల దురుసుగా వ్యవహరించారు. నేను ఆకలితో ఉండగా, మీరు నాకు భోజనం వడ్డించలేదు. నేను దాహంగా ఉండగా, మీరు నీళ్ళు త్రాగించలేదు. నేను నగ్నంగా ఉండగా మీరు నాకు దుస్తువులు ఇవ్వలేదు. నేను అనారోగ్యముగా ఉండగా మీరు నన్ను పరామర్శించుటకు రాలేదు. అప్పుడు ఆ వర్గము వారు ఓ అల్లాహ్! నీవు ఇలాంటి విషయాలకు అతీతుడవు. నీవు అలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు? మేము ఎప్పుడు నీతో ఇలా దురుసుగా ప్రవర్తించాము. అందుకు అల్లాహ్ తాలా ఫలాన నా దాసుడు ఆయా స్థితులలో ఉండెను. కాని నీవు అతని పట్ల ఎలాంటి సానుభూతిని, సత్ప్రవర్తనను చూపలేదు. కావున నీవు నా పట్ల కూడ దురుసుగా వ్యవహరించిన వాడవైనావు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 438, ముద్రణ 2003)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ખાદિયાન્
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 19 NOV 2020 Issue No. 47.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ సంవత్సరపు ప్రత్యేక సంచిక కొరకు “ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత ” అనే శీర్షికను ప్రచురించుటకు అనుమతి నిచ్చిరి. వారు నిర్విర్యామంతో ఉన్నప్పటికి వారు విశ్వాసభరిత సందేశమును అందించిరి. ఆ సందేశము నిశ్చయముగా పాఠకులకు విశ్వాసంతో పాటు విజ్ఞానంను కూడ పెంపొందించును. పరిపూర్ణ తేజస్సు గల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ఈ కరుణా, ప్రేమలకు మనము కృతజ్ఞులము కావలెను. మనస్పూర్తిగా వారి కొరకు దుఆ చేయవలెను. **అల్లాహుమ్మ అయ్యిద్ ఇమామన బి రూహిల్ ఖుద్స్, వ బారిక్ లనా ఫీ ఉమ్రి హి, వ అమ్రి హి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతకు చెందిన ఆధారాలన్నింటిని ఏకం చేయడం అసాధ్యమనడంలో ఎలాంటి సందేహం లేదు. అనగా వారి (అ) జీవిత మంతయు, వారి (అ) రచనలు, వారి ఉపన్యాసాలు, వారి రూపు రేఖలు, వారి అలవాట్లు అభిరుచులు. వారి అనుచరులు, వారి సంతానం, వారి దైవాభిమానం, వారికి ప్రవక్త పట్ల గల ప్రేమ, వారికి ఖుర్ఆన్ పట్ల గల ప్రేమాభిమానాలు, వారి భవిష్యవాణులు, వారి సంకేతాలు, నిదర్శనాలు, వారి దుఆల స్వీకరణ, వారి విజ్ఞానం, విజ్ఞత, వారి ఇస్లాం సేవలు, ప్రాణుల పట్ల వారి సేవలు, మానవుల పట్ల వారికి గల సానుభూతి ఇలా మొత్తానికి అనేక కోణాలలో గల వారి సత్యతకు చెందిన ఆధారాలను సేకరించడం ముమ్మాటికి అసాధ్యం. కావున మేము కేవలం వారి ఒక కోణాన్ని మాత్రవే పాఠకుల ముందు ప్రవేశపెట్టుటకు ప్రయత్నించాము. వారి సత్యతకు చెందిన అనేక కోణాలు, అనేక ఆధారాలు నిశ్చయముగా మిగిలిపోయాయి అనే భావన మాలో గలదు.

సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతకు చెందిన అనేక ఆధారాలు నలువైపుల వ్యాపించి ఉన్నాయి. ఒకవేళ ఏ బాధితుడైన వాటిని సేకరించి వాటిని కూలంకుశంగా అధ్యాయణం చేసినచో వారిపై తప్పకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత బహిర్గతమగును. మనస్పూర్తిగా అన్వేషించిన వారు తప్పకుండా వాస్తవాన్ని గ్రహిస్తారు. అలాంటి వారు వారిని స్వీకరిస్తూ వారి జమాఅత్‌లో చేరుతారు.

వారు (అ) అల్లాహ్ మరియు అతని ప్రవక్త భవిష్యవాణుల ప్రకారం ముస్లిం సమాజానికి అవసరమున్న నిర్ణీత సమయంలో అవతరించిరి. సమాజం మొత్తం వారి రాక కోసం ఎదురు చూడసాగెను. ముస్లిం సమాజ మహాత్ముల భవిష్యవాణులను అనుసరించి ఆ సమయంలో ప్రతి ఒక్కరి నోట మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 14వ శతాబ్ధములో అవతరించునని వెలువడు చుండెను. కావున సయ్యిదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం వారు నిర్ణీత సమయంలో అనగా 13వ శతాబ్ధపు చివరిలో మరియు 14 శతాబ్ధపు ప్రారంభములో అవతరించినారు.

అల్లాహ్ తాలా కూడ తన సాంప్రదాయం మరియు వాగ్దానాల మేరకు అనగా **ఇన్నా ల నన్సురూ రుసులనా, కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వ రుసులి** మరియు **ఇన్నహుం లహుం మన్సూరూన్.** వారికి సహాయ సహకారము లనందించెను. వారి వ్యతిరేకులు ముసల్మానులైనను, హిందువులైనను, ఆర్యులైనను, క్రైస్తవులైనను అందరు ఒంటరిగా ఆ తర్వాత ఏకముగా వారిని అంతం చేయుటలో ఎలాంటి ప్రయత్నంను వీడలేదు. ఎహ్‌జాబ్ యుద్ధం వలే వారిపై దాడికి పాల్పడిరి. కాని అల్లాహ్ తాలా సహాయ సహకారములు అనుక్షణం వారిని అంటి పెట్టుకొనే ఉండేవి. వారు తమ రచనలలో, ఉపన్యాసాలలో అనేక చోట్ల తమ వ్యతిరేకులకు ఈ విషయాన్ని విడమర్చి చెప్పుటకు ప్రయత్నించిరి. వారిట్లనిరి. “ ఒకవేళ నేను అసత్యుడిని అయినచో ఇలాంటి అసత్యుడికి గతంలో అల్లాహ్ తాలా సహాయ సహకారములను అందించినట్లుగా ఏ ఒక్కరినైన నిదర్శనం కొరకు చూపించుము.” కాని ఎవరు కూడ చూపించలేక పోయిరి.

వారికి ఎదురైన వ్యతిరేకతలను ఈ కొన్ని పుటలలో వ్రాయడం సాధ్యం కాని పని. భారతదేశపు 200 మంది ఉలమాలు వారు అవిశ్వాసులని ఫత్వా జారి చేశారు. మక్కా నుండి కూడ అవిశ్వాస ఫత్వాను తెపించడం జరిగింది. హతమార్చుటకు అర్హుడని ఆదేశాలిచ్చారు. సలాంలు, సంభాషణలు, కలయికలు, సంబంధాలు అన్నింటి నుండి బహిష్కరించడం జరిగింది. భయంకరమైన వ్యాజ్యాలలో ఇరికించుటకు ప్రయత్నించిరి. ఉత్తరాలలో, ఉపన్యాసాలలో, రచనలలో దూషణలను ప్రారంభించిరి. కాని చివరికి ఏమైంది. వారు ఒక్కరే కాని, అల్లాహ్ తాలా వారికంటు ఒక సమాజాన్ని ఏర్పాటు చేశాడు.

నిస్సహాయ సోదరులకు సహాయం చేస్తూ, వారికి చేయుత నిచ్చుట ఆనవాయితి కావలెను. ఇది ఎంతటి విచారకర విషయం అనబడును. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరి ఈత కొట్టడం వచ్చును, రెండవ వాడికి ఈత కొట్టడం రాదు, అలాంటప్పుడు మునిగిపోతున్న రెండవ వాడిని కాపాడడం మొదటి వాడి బాధ్యత కాదా? రెండవ వాడు మునిగిపోకుండా కాపాడడం మొదటి వాడి బాధ్యత. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా పేర్కొనెను. **తఅవను అలల్ బిర్రి వ త్తఖ్వా** (మా ఇయిదా: 3) బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు. అందుకు సరైన మార్గం వారి బలహీనతలను కప్పి పుచ్చడం. నూతన ముసల్మానుల బలహీనతలను చూసి హేళన చేయకుము అని అనుచర వర్గమునకు బోధించడం జరిగింది. ఎందుకనగా పూర్వంలో మీరు కూడ బలహీనులుగానే ఉండేవారు. అదే విధముగా అనుభవజ్ఞులు అనుభవం లేని వారికి సేవలందించవలెను. ప్రేమతో, సున్నితత్వంతో వ్యవహరించవలెను. ఒకరు ఇతరులను నాశనం చేయాలని చూచు వారు, నలుగురు కూర్చున్నప్పుడు బలహీన సోదరుని బలహీనతల గూర్చి చర్చించుకొను వారు, వారి లోపాలను ఎత్తి చూపేవారు, పేదవారిని హేళన చేయువారు, తక్కువ చేసి చూసేవారు, ద్వేషించుకునే వారు అందరు కలసి ఒక సమాజం వారిగా ఉండలేరు. కావున ఇలా వ్యవహరించకూడదు.

**నూరుల్ ఇస్లాం**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz